



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 18 సంచిక : 14 | 28-02-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00




## మా పెళ్లి విందుకు రండి

గురువారం పెళ్లి చేసుకున్న హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న రిసిప్షన్ ఏర్పాట్లలో ఉన్నారు. గురువారం ఉదయం 10.10 గంటలకు మూడు ముళ్ల బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెం టోస్‌లో వీరి పెళ్లి జరిగింది. ఉదయం తెలుగు సంప్రదాయం ప్రకారం.. సాయంత్రం కొడవ సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిగింది. ఈ పెళ్లికి అతి కొద్ది మంది బంధుమిత్రులను మాత్రమే ఆహ్వానించారు.

వార్త 2లో



## అఫ్ఘాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం

పాకిస్థాన్- అఫ్ఘానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పాక్ కీలక ప్రకటన చేసింది. అఫ్ఘాన్ పై బహి రంగ యుద్ధం ప్రారంభించినట్లు తెలిపింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'మా సహనం నశించింది.

వార్త 2లో



2

## దర్యాప్తు సంస్థల ముసుగులో రాజకీయ కుట్రలు

రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రత్యర్థులను అణచివేయడమే లక్ష్యంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అల్లిన కుట్రలు ఒక్కొక్కటిగా వీగిపోతుండటం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. మద్యం కేసులో ఢిల్లీ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన స్పందించారు. మద్యం కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత వంటి నాయకులపై మోపిన అక్రమ కేసులు కేవలం రాజకీయ కక్షతో కూడుకున్నవని కోర్టు తీర్పుల ద్వారా స్పష్టమవుతోందని పేర్కొన్నారు.

### ఢిల్లీ మద్యం కేసులో

# అభియోగాలే తప్ప ఆధారాలేవీ

- కేసును కొట్టివేస్తూ సిబిఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు
- కేజ్రీవాల, సిసోడియా, కవితలపై కేసు కొట్టివేత
- హైకోర్టులో సవాల్ చేస్తామని సిబిఐ వెల్లడి



ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది.



వివరాలు 2లో..

## న్యాయ వ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఆనాడే చెప్పా
కష్టకాలంలో అండగా నిలిచి వారిందరికీ కృతజ్ఞతలు
ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం

### ప్రభుత్వ ఉద్యోగులకు

# శుభవార్త

## బకాయల కోసం రూ.745 కోట్లు విడుదల

హైదరాబాద్,



తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విషయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. శు క్రవారం నాడు ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు రూ.745 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత పెండింగ్ బిల్లులను విడతల వారీగా క్లియర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన రూ.745 కోట్లతో ఉద్యోగులకు పెద్ద ఊరట లభించినట్లయింది. కేవలం ఉద్యోగులకే కాకుండా, గ్రామాల్లో అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వం అదనంగా రూ389 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది.

### రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ

# బిఆర్ఎస్ వెనకే

పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం
రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందనన కెటిఆర్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు.

వార్త 2లో




## చిలకూరు పూర్వ ప్రధానార్చకులు సౌందర్ రాజన్ కన్నుమూత

హైదరాబాద్,

చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధాన అర్చకుడు సౌందర్ రాజన్ (90) కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యల కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శుక్రవారం చిలుకూరులోని నివాసంలో కన్నుమూశారు. ఈ మేరకు ఆయన తనయుడు, ఆలయ ప్రస్తుత ప్రధాన అర్చకుడు రంగరాజన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఈ ప్రసిద్ధ ఆలయాన్ని సౌందర్ రాజన్ ఎంతో కాలం క్రమశిక్షణతో, సేవానిరతితో నిర్వహించారు. భక్తులతో మమేకమై స్వామి వారి ప్రసాదాన్ని, సేవా విధానాన్ని ఎంతో ప్రశాంతంగా వివరించేవారు. వీసా దేవుడిగా చిలుకూరి ఆలయాన్ని ఆయన ప్రసిద్ధి పొందేలా చేశారు. ఇక్కడ భక్తులందరికీ ఒకేతరహా దర్శనంతో అవకాశ కల్పించారు. హుండీ లేకుండా చేశారు.

### జూబ్లీహిల్స్ పై ఓవర్

# పనులు ప్రారంభం

ట్రాఫిక్ మళ్లింపు చేపట్టిన పోలీసులు
పనులు పరిశీలించిన సిపి సజ్జనార్



2 లో..



2 లో..

## తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు

# ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప ఆధారాలేవీ

కేసును కొట్టివేస్తూ సిబిఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు

ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు

కేజ్రీవాల, సిసోడియా, కవితలపై కేసు కొట్టివేత

హైకోర్టులో సవాల్ చేస్తామని సిబిఐ వెల్లడి

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు దిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. దిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.



## కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్

మోడీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా

నేను నిర్దోషినని కోర్టు నిరూపించింది

నన్ను దొంగగా చిత్రీకరించి ప్రచారం చేశారు

కోర్టు తీర్పుతో ఉద్వేగానికి లోనైన కేజ్రీవాల్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

: ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న తనను ఆరు నెలలపాటు జైల్లో పెట్టారు. ఇదంతా మోడీ అమిత్ షాల కుట్ర అని, కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయంగా తనను దెబ్బతీయడంతో పాటు 'ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైల్లో పెట్టారు. నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు. కేవలం విపక్షాలపైనే ప్రధాని మోదీ దృష్టి పెట్టారు. ప్రజా సమస్యలను మోదీ పట్టించుకోరు. నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. ఆమ్‌ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రయత్నించారు. నేను అసలుసిసలైన నిజాయితీపరుడిని. నేను కేవలం ప్రజల కోసమే పనిచేశాను. నిజం ఎప్పటికైనా గెలుస్తుంది' అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. సిసోడియాపై ప్రాథమికంగా కేసు కూడా నిలబడలేదని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. అరవింద్ కేజీవ్రాల్, మనీష్ సిసోడియా లను కోర్టు డిశ్చార్జ్ చేసింది. కేజీవ్రాల్‌ను సరైన ఆధారాలు లేకుండా ఇరికించారని జడ్జి వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారన్న సాక్ష్యా దారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యానించింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత అరవింద్ కేజీవ్రాల్ భావోద్వేగానికి గురయ్యారు. మీడియా ముందు కన్నీరు పెట్టుకున్నారు. తీర్పు తర్వాత, తనపై ఉన్న కేసు పూర్తిగా కల్పితమని మరోసారి పునరుద్ఘాటించారు. ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేయడానికి స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని ఐదుగురు ప్రముఖ నాయకులను జైలులో పెట్టారని గుర్తు చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అరెస్టు చేసి జైలుకు పంపారని, ఇది భారత చరిత్రలో ఇంతకు ముందెన్నడూ జరగలేదని అన్నారు. తాను ఆరు నెలలు జైలులో ఉన్నానని, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దాదాపు రెండు సంవత్సరాలు జైలులో గడిపారని తెలిపారు. ఈ లిక్కర్ వ్యవహారం కల్పితమని, తన ప్రతిష్టను దిగజార్చడమే లక్ష్యంగా దుష్ప్రచారం చేస్తున్నారని కేజీవ్రాల్ అన్నారు. టీవీ ఛానెళ్లలో తనను పదే పదే అవినీతిపరుడిగా చిత్రీకరించారని కన్నీరుమున్నీరుగా విలపించారు.

## మా పెళ్లి విందుకు రండి

మోడీ అమిత్‌షాలను ఆహ్వానించిన విరోషా జంట

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

గురువారం పెళ్లి చేసుకున్న హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న రిసిప్షన్ ఏర్పాట్లలో ఉన్నారు. గురువారం ఉదయం 10.10 గంటలకు మూడు ముళ్ల బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్‌లో వీరి పెళ్లి జరిగింది. ఉదయం తెలుగు సంప్రదాయం ప్రకారం.. సాయంత్రం కొడవ సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిగింది. ఈ పెళ్లికి అతి కొద్ది మంది బంధుమిత్రులను మాత్రమే ఆహ్వానించారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో చాలా గ్రాండ్‌గా రిసెప్షన్ నిర్వహించనున్నారు. రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. విజయ్, రష్మికలు శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రిసెప్షన్‌కు రావాలని ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం అందించారు. అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిశారు. పెళ్లి రిసెప్షన్‌కు రావాలని అహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్విటేషన్‌తో పాటు వినాయకుడి విగ్రహాన్ని కూడా ఆయనకు అందించారు. విజయ్, రష్మికల జంట ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది


కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఆనాడే చెప్పా

కష్టకాలంలో అండగా నిలిచి వారిందరికీ కృతజ్ఞతలు

ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

:న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న దిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజీవ్రాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని టా÷–గ్గ్ం÷ట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.



## అఫ్గాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం

బహిరంగ యుద్ధం మొదలు పెట్టామన్న ఖవాజా

మధ్యవర్తిత్వానికి సిద్దమని ప్రకటించిన ఇరాన్

ఇస్లామాబాద్, అక్షరకలం ప్రతినిధి

పాకిస్థాన్– అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పాక్ కీలక ప్రకటన చేసింది. అఫ్గాన్ పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు తెలిపింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'మా సహనం నశించింది. ఇప్పుడు మాకు.. మీకు మధ్య బహిరంగ యుద్ధమే' అని అఎ÷–గానిస్థాన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. గురువారం రాత్రి అఫ్గాన్ దాడులకు బదులుగా పాక్ వైమానిక దాడులు ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్'గా పేర్కొంది. కాబుల్‌లో మూడుసార్లు పేలుడు శబ్దాలు వినిపించాయని తాలిబన్ అధికారులు పేర్కొన్నారు. కాబుల్, కాందహార్, పక్తియా ప్రావిన్స్‌లలో వైమానిక దాడులు జరిగాయని అఫ్గాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా తెలిపారు. అయితే, ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని వెల్లడించారు. పాక్‌పై చేపట్టిన దాడుల్లో 55 మంది ఆ దేశ సైనికులు చనిపోయారని అఫ్గాన్ ప్రకటించింది. అయితే, ఇస్లామాబాద్ దీన్ని తోసిపుచ్చింది. ఘర్షణల్లో ఇద్దరు పాక్ సైనికులు మరణించారని, మరో ముగ్గురు గాయపడ్డారని పేర్కొంది. ఇస్లామాబాద్ సైనికుల నిర్బంధంపై అఫ్గాన్ చేసిన ప్రకటనను పాక్ ప్రభుత్వ ప్రతినిధి మోషరఫ్ అలీ జైదీ ఖండించారు. అఫ్గాన్ సైనికులే 133 మంది మరణించారని.. 200 మందికి పైగా గాయపడ్డారన్నారు. తొమ్మిది మంది సైనికులను నిర్బంధించినట్లు తెలిపారు. ఇటీవల తమపై జరిగిన వైమానిక దాడులకు ప్రతీకారంగా పాక్‌పై అఫ్గాన్ విరుచుకుపడింది. ఇది ఇరుదేశాల మధ్య తాజా ఉద్రిక్తతలకు దారితీసింది. కాబుల్, పక్తియా, కాందహార్‌లోని పలు నగరాలపై వైమానిక దాడులు చేపట్టింది. రెండు దేశాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో 'సూసైడ్ స్క్వాడ్' అంటూ అఫ్గాన్ మీడియా విడుదల చేసిన చిత్రం ఆందోళన కలిగిస్తోంది. బఖ్తర్ న్యూస్ ఏజెన్సీ ఈ చిత్రాన్ని షేర్ చేసింది. వారంతా సూసైడ్ బాంబర్ల బెటాలియన్ అని భద్రతా వర్గాలను ఉటంకిస్తూ పేర్కొంది. వారంతా పేలుడు పదార్థాలు అమర్చిన దుస్తులు, కారు బాంబులతో ప్రధాన ప్రాంతాలను టార్గెట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించింది. మరోవైపు, పక్తియా, పక్తికా, ఖోస్ట్ వంటి సరిహద్దు ప్రావిన్సుల్లో పాక్ దాడులను ఎదుర్కొంటున్నామని తాలిబన్ ప్రతినిధి వెల్లడించారు. గురువారం పాక్ సైనిక స్థావరాలపై అఫ్గానిస్థాన్ దాడులు చేయడంతో తాజా ఘర్షణలు చెలరేగాయి. తాము చేసింది ప్రతీకారదాడులేనని తాలిబన్లు ప్రకటించుకున్నారు. ఆ వెంటనే పాక్ యుద్ధాన్ని ప్రకటించింది. దీంతో రెండువైపులా భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఇక రెండు దేశాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ముందుకొచ్చింది. పాకిస్థాన్ దాడులతో అఫ్గాన్ ప్రజలు వణికిపోయారు. 'భూకంపం వచ్చిందేమోనని మేమంతా అనుకున్నాం. ఎందుకంటే కొన్నిరోజుల క్రితం కాబుల్‌లో భూకంపం వచ్చింది. తర్వాత అవి దాడులని అర్థమైంది' అని కాబుల్ నివాసి ఒకరు వెల్లడించారు.

## దర్యాప్తు సంస్థల ముసుగులో రాజకీయ కుట్రలు

లిక్కర్ కేసులో కోర్టు తీర్పే నిదర్శనం: దేశపతి

హైదరాబాద్,

రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రత్యర్థులను అణచివేయడమే లక్ష్యంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అల్లిన కుట్రలు ఒక్కొక్కటిగా వీగిపోతుండటం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. మద్యం కేసులో ఢిల్లీ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన స్పందించారు. మద్యం కేసులో అరవింద్ కేజీవ్రాల్, మనీష్ సిసోదియా, కల్వకుంట్ల కవిత వంటి నాయకులపై మోపిన అక్రమ కేసులు కేవలం రాజకీయ కక్షతో కూడుకున్నవని కోర్టు తీర్పుల ద్వారా స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం రాజకీయంగా బద్నాం చేయడమే ధ్యేయంగా ఈ కేసులు బనాయించబడ్డాయని నిరూపితమయ్యిందని అన్నారు. దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నాయకులను ఇబ్బంది పెట్టాలని చూసిన శక్తులకు ఇది గొడ్డలిపెట్టని స్పష్టం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా, ఎంతటి దుష్ప్రచారం చేసినా చివరికి సత్యమే జయించిందని,ఇది కేవలం వ్యక్తుల విజయం కాదు, భారత రాజ్యాంగం పట్ల నమ్మకాన్ని పెంచే న్యాయ విజయమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీని, ఆ పార్టీ నాయకత్వాన్ని అభాసుపాలు చేయాలని చూసిన కుతంత్రాలన్నీ నేటితో పటాపంచలయ్యాయని తెలిపారు.

## తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు

పరిశీలనలో ఉందన్న ఎనినికల సంఘం ఛైర్మన్

చెన్నై,

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించాలని పలు పార్టీలు సూచించినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. వారి విజ్ఞప్తులను వివిధ కోణాల నుంచి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పుడే దీనిపై ఒక స్పష్టత ఇస్తామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై జ్ఞానేశ్ కుమార్ శుక్రవారంనాడు సమీక్ష జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో జరిపిన ఎస్ఐఆర్ పక్రియ దేశానికే ఒక మోడల్‌గా నిలిచిందని, విజయవంతంగా ఈ పక్రియ పూర్తయిందని చెప్పారు. ఎస్ఐఆర్‌తో పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నట్టు కొన్ని రాజకీయల పార్టీలు విమర్శించినప్పటికీ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విషయంలో ఈసీ అధికారులు ఎంతో ప్రొఫెషనలిజం కనబరిచారని ప్రశంసించారు. ఇటీవల కాలంలో ఏమాత్రం పొరపాట్లకు తావీయకుండా బీహార్ ఎన్నికలు జరిగాయని, అంతకు మించి మరింత మెరుగ్గా తమిళనాడులో ఎన్నికలు నిర్వహిస్తామని, సరికొత్త రికార్డు సృష్టిస్తామని తెలిపారు. ఓట్ల లెక్కింపు పక్రియ పూర్తయిన ఏడు రోజుల వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో వీవీపాట్ల స్లిప్పులను వెర్గి÷ చేసుకోవడానికి అభ్యర్థులను అనుమతిస్తామని సీఈసీ తెలిపారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందనన కెటిఆర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి



ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ఫ్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్టాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## జూబ్లీహిల్స్ ఫ్లై ఓవర్ పనులు ప్రారభం

ట్రాఫిక్ మళ్లింపు చేపట్టిన పోలీసులు

పనులు పరిశీలించిన సిపి సజ్జన్నార్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బంజారాహిల్స్ రోడ్ నెంబర్–2లో పార్క్ హయత్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం నుంచి పలుమార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ఏడు అండర్ పాసుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ రోజు పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఇవాళ నుంచి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశామని అన్నారు. రెండు సంవత్సరాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేశామని తెలిపారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎ÷–లాన్ చేశామని చెప్పుకొచ్చారు. నిర్మాణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనులు దశల వారీగా జరుగుతాయని వెల్లడించారు. రాత్రి వేళ ఎక్కువగా పనులు చేయాలని నిర్మాణ సంస్థలను కోరామని అన్నారు. బేస్‌మెంట్ పూర్తి అయితే తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 అండర్ పాసులు, 7 అందుబాటులోకి వస్తే ఆయా రోడ్లు సిగ్నల్ ఫ్రీగా మారుతాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బీఆర్ పార్కు చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా జోయల్ డేవిస్ మాట్లాడుతూ నిర్మాణ పనులను దృష్టిలో ఉంచుకొని వాహనదారులకు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశామని అన్నారు. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే వాహనాలు శ్రీనగర్ కాలనీ, ఇంద్రానగర్ బస్తీ మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లాలని జోయల్ డేవిస్ సూచించారు. మాసబ్ ట్యాంక్ నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లే వాహనాలు రోడ్ నెంబర్–45 మీదుగా వెళ్లాలని అన్నారు. రెండున్నర నెలలపాటు బంజారాహిల్స్ రోడ్ నెంబర్–2లో పిల్లర్స్ పనులు కొనసాగుతాయిని వివరించారు. రెండున్నర నెలలపాటు కొంత ట్రాఫిక్ సమస్య ఉంటుందని.. పరిస్థితులను బట్టి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. పీక్ అవర్స్‌లో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. నిర్మాణ పనులు ప్రారంభమైనందున వాహనదారులు పోలీసులకు సహకరించాలని జోయల్ డేవిస్ కోరారు.

అక్షరకలం

# ఆయిల్ ఫామ్ సాగుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**అక్షర కలం , సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27 :**




శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఉద్యానవన శాఖ, ఆయిల్ ఫ్రైడ్ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి ఆయిల్ ఫామ్ సాగుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగులో ఆయిల్ ఫ్రైడ్ అధికారుల పనితీరు మందకొడిగా ఉన్నందున అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు క్రాప్ బుకింగ్, రిజిస్ట్రీ, పండ్ల తోటలు పెంపకం పనులు ఉంటాయి. ఆయిల్ ఫ్రైడ్ అధికారులు ఆయిల్ ఫామ్ సాగు మాత్రమే పని అని మీకు వారందరికంటే మెరుగ్గా పనిచేయాలని ఆదేశించారు. మండలాల్లో ఆయిల్ ఫ్రైడ్ అధికారులు చురుకుగా పనిచేయాలని మీకు వ్యక్తిగతంగా కేటాయించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా చేరుకోవాలని ఆదేశించారు.ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ప్రోత్సహించాలని రైతులను గుర్తించగానే డిడి తీసుకుని వెంటనే చదును చేయించి ఫిట్టింగ్ ప్లాంటింగ్ చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సువర్ణ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ సి ఓ సరస్వతి బాయ్ ని వెంటనే బదిలీ చేయాలి..మున్సిపల్ కమిషనర్ కు వినతి



**అక్షర కలం వనపర్తి :**

పట్టణంలోని అనేకమంది ఆర్పీలను మానసికంగా వేధిస్తున్న సిఓ సరస్వతి బాయ్ ని వెంటనే బదిలీ చేయాలని ఆర్పీలు వనపర్తి మున్సిపల్ కమిషనర్ను కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు కలిసిన ఆర్పీలు సిఓ సరస్వతి వారిపై ఫిర్యాదు చేసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.గత కొంతకాలంగా సివో సరస్వతి 2,5,14,15,18,19,22వ వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న ఆర్పీలను విధి నిర్వహణలో తీవ్రంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్య పరిస్థితుల్లో ఆర్పీలు ఆసుపత్రికి వెళ్లిన శుభ కార్యక్రమాలకు వెళ్లిన, చివరికి చావు బతుకులకు వెళ్లిన కూడా తన అనుమతి తీసుకోవాలని ముఖం జారీ చేస్తుందని మొరపెట్టుకున్నారు.చావు దగ్గర ఉంటే సెల్ఫీ దిగి ఫోటో పంపించాలని, ఆసుపత్రులకు వెళితే ఆసుపత్రి బిల్లులు చూపించాలని తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందని వివరించారు. తోటి అధికారులతో మాట్లాడితే కూడా అక్రమ సంబంధాలు అంటగడుతుందని సీఈఓ సరస్వతి భాయ్ వేధింపులు తాళలేక కొందరు ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమయ్యారని బోరున విలిపించారు. సీఈఓ సరస్వతి వేధింపులు తట్టుకోలేక చాలామందికి బీపీ షుగర్ వంటి అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని తెలిపారు. ఆర్పీల ఆత్మగౌరవాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న సిఓ సర్వస్థితి బాయిని తక్షణమే ఇతర ప్రాంతానికి బదిలీ చేయాలని కమిషనర్ వెంకటేశ్వర్లును కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంధం మదన్, మెకానిక్ శీను ఆర్ పి లకు మద్దతు తెలిపారు.కార్యక్రమంలో ఆర్పిల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గంధం సరస్వతి, శ్రీలక్ష్మి, బషీరాబేగం,ఖాతూన్, ముంత జయమ్మ,సువర్ణ, శిరీష, వాణి, కమలమ్మ, సాజిదా బేగం, రసీదా బేగం తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి శిశు మందిర్ పునః నిర్మాణానికి భూమి పూజ



**మందమర్రి, ఫిబ్రవరి 27 అక్షర కలం ప్రతినిధి:**

పట్టణంలోని ప్రముఖ శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం పునః నిర్మాణానికి శుక్రవారం పాత శిశుమందిర్ పాఠశాల ఆవరణంలో శుక్రవారం శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తో పాటు శిశుమందిర్ పాఠశాలల తెలంగాణ ప్రాంత సంఘట మంత్రి పథకమూరి శ్రీనివాస్, ప్రాంత ప్రశిక్షణా ప్రముఖ్ రావుల సూర్యనారాయణ, పలువురు అతిథులు, పుర ప్రముఖులు హాజరై, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, శంకుస్థాపన, భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ కు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని తెలిపారు. ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన చరిత్ర శిశుమందిర్ పాఠశాలకు కలదన్నారు. శిశుమందిర్ పాఠశాలో విద్యను అభ్యసించే విద్యార్థులకు చిన్నతనం నుండే క్రమశిక్షణ అలవాటుతుందని తెలిపారు. శిశు మందిర్ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కొత్త భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి పరిషత్ సహ సంయోజక్ సి రాజిరెడ్డి, డాక్టర్ విష్ణువర్ధన్ రావు, దయగం గోవిందరావు, పొడిపాక విద్యాసాగర్, సూరం లక్ష్మీనారాయణ, ప్రబంధ కారణి సభ్యులు, ప్రధాన ఆచార్యులు, ఆచార్యులు, పూర్వ ఆచార్యులు, విద్యార్థులు, పోషకులు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో క్రీడాభివృద్ధికి కృషి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27:**



జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని, రానున్న రోజుల్లో సైతం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహకారంతో మంచిర్యాలలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తెలిపారు. రెండో విడత సీఎం కప్ 2025 పోటీల్లో రాష్ట్రస్థాయిలో కిక్ బాక్సింగ్ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన కార్పొరేషన్ చెందిన హర్షిత, అదేవిధంగా రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో తృతీయ స్థానం నిలిచిన అన్విత లను శుక్రవారం మంచిర్యాల పట్టణంలో మేయర్ దర్ని మధుకర్ శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. అదేవిధంగా కోచ్ శివ, మహేష్ లను అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మధుకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో యువత అభ్యున్నతి కోసం పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతలను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న మహోన్నత కార్యక్రమం సీఎం కప్ పోటీలు అని, ఈ పోటీల్లో పథకాలు సాధించడం హర్షనీయమన్నారు.

# విద్యా కమిషన్‌లో విద్యావేత్తలేరీ ?

## విద్యావేత్తలే లేని కమిటీ నివేదికతో సాధించేదేమిటి

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, అక్షర కలం,**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్‌లో అనుభవమున్న విద్యావేత్తలు లేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్‌లో స్కూల్ పిల్లలకు గానీ, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు విద్యావేత్తలే లేని కమిటీని వేసి, వారితో విద్యా విధానంపై నివేదిక ఇప్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఎక్కడ అని ప్రశ్నించారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు మినహా, ఎడ్యుకేషన్ లో పీహెచ్‌డీ చేసిన వాళ్లు కానీ, స్కూల్ సిలబస్ తయారీలో, కోర్ సైన్స్ సబ్జెక్టుల్లో పట్టున్న వాళ్లు కానీ ఈ కమిటీలో ఒక్కరైనా లేరని పేర్కొన్నారు. ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అని పైగా ఆయనొక ఇంజనీర్ అని అన్నారు. ఆఫీసులు నడపడం వేరు. చదువులు చెప్పడం వేరు. పరిపాలనలో అనుభవం ఉన్నంత మాత్రాన. పిల్లల సైకాలజీ, పాఠాలు చెప్పే పద్ధతుల మీద పూర్తి అవగాహన ఉన్నట్టా. తెలంగాణ విద్యా భవిష్యత్తును మార్చేంత అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందని మీరు నిజంగానే నమ్ముతున్నారా అంటూ



ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు, సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన మీకే దక్కుతుందని పేర్కొన్నారు.సిలబస్ ఎలా ఉండాలి, బోధనా పద్ధతులు ఎలా ఉండాలి అనేది గ్రౌండ్ లెవెల్లో పాఠాలు చెబుతున్న సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కు తెలుస్తుంది కానీ.. అసలు ఆ సంబంధమే లేని అధికారులకు, వేరే రంగాల వారికి ఎలా తెలుస్తుందని నిలదీశారు. విద్యావ్యవస్థ మీద కనీస అవగాహన లేకుండా, అర్హత లేని వారితో ప్రయోగాలు చేయడం అంటే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని అన్నారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి ఎంత నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారో చెప్పడానికి ఈ కమిటీ ఏర్పాటే ఒక ఉదాహరణ అని విమర్శించారు. కొత్త విద్యా విధానం విషయంలో తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పారదర్శకతను కోరుకుంటున్నారని తెలిపారు. గడిచిన రెండేండ్లుగా విద్యాశాఖను గాలికి వదిలేసి, సబ్జెక్ట్ తెలిసిన విద్యావేత్తలకు ఈ బాధ్యత అప్పగించకుండా, సంబంధం లేని వారితో కమిటీ వేసి కాలయాపన చేసి ఏం సాధించినట్లని ఆరోపించారు. వేసిన కమిటీ ఎంత గొప్పగా ఉంటే, వారిచ్చిన నివేదిక ఇంకెంత గొప్పగా ఉంటుందో అర్థమవుతున్నదని, విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించే నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

# రచ్చకెక్కిన విజయ్ వ్యక్తిగత జీవితం

## భర్తతో మానసికంగా ఐదేళ్లుగా దూరంగా ఉన్నట్లు సంగీత వెల్లడి

## ఇక వేగలేనంటూ చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో విడాకులకు దరఖాస్తు

## రాజకీయంగా దెబ్బేనంటున్న పరిశీలకులు

**చెన్న, అక్షర కలం,**

తమిళ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం చర్చనీయాంశంగా మారింది. ఆయన భార్య సంగీత సంచలన ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందటే తాము మానసికంగా విడిపోయామని విజయ్ భార్య సంగీత అన్నారు. విజయ్‌కి ఓ నటితో వివాహేతర సంబంధం ఉందని ఆరోపించారు. ఆ నటితో విదేశాలకు, పార్టీలకు విజయ్ వెళ్తారని చెప్పుకొచ్చారు. విజయ్ తనను వేధింపులకు గురి చేస్తున్నారని.. ఇది ఇలాగే కొనసాగితే ఆ నటి పేరు బయటపెడతానంటూ సంగీత హెచ్చరించారు. వివాహేతర సంబంధం ఓ ద్రోహమని సంగీత ఫైర్ అయ్యారు. విజయ్ వివాహేతర సంబంధం గురించి 2021లో తెలిసిందని అన్నారు. ఆ నటితో సంబంధం తెంచుకుంటానని విజయ్ తనతో చెప్పారని ప్రస్తావించారు. మాట తప్పి ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పదేపదే తమ మధ్య విభేదాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఆ నటికి మద్దతుగా విజయ్ మాట్లాడుతూ వచ్చారని.. ఆయన నిర్లక్ష్యం కారణంగా తాను ఒంటరినయ్యానని సంగీత పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన భార్య సంగీత చెంగల్‌పట్టు కుటుంబ న్యాయస్థానంలో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివాహ జీవితం సజావుగా కొనసాగడం లేదని, వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ పిటిషన్‌ను స్వీకరించగా.. ఏప్రిల్ 20వ తేదీన కోర్టుకు హాజరుకావాలని విజయ్‌కు నోటీసులు జారీ చేసింది. విజయ్, సంగీత వివాహం 1999లో జరిగింది. సంగీత లండన్‌కు చెందిన తమిళ కుటుంబానికి



చెందినవారు. విజయ్ నటుడిగా ఎదుగుతున్న సమయంలో ఆయన అభిమానిగా సంగీత పరిచయం అయ్యారు. ఆ పరిచయం ప్రేమగా మారింది. కుటుంబ సభ్యుల సమ్మతితో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, వివాహమైన కొంతకాలం తర్వాతే ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ప్రారంభమైనట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారని సినీవర్గాల్లో ప్రచారం ఉంది. ప్రత్యేకంగా విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత వ్యక్తిగత జీవితంలో మార్పులు వచ్చాయని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పుడు సంగీత విడాకులు కోరుతూ పిటిషన్ వేయడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. విజయ్, త్రిషకు మధ్య సంబంధం ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల తమిళనాడుకు చెందిన కొందరు రాజకీయ నేతలు సైతం ఇవే కామెంట్స్ చేశారు. విజయ్ త్రిష ఇంటిని విడిచి ప్రజల్లోకి రావాలంటూ బీజేపీ నాయకుడు నయినర్ నాగేంద్రన్ కామెంట్ చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు తమిళనాట పెద్ద వివాదానికి దారి తీశాయి. ఈ వ్యాఖ్యలపై త్రిష తీవ్రంగా స్పందించడం.. ఆ తర్వాత నాగేంద్రన్ క్షమాపణలు చెప్పడంతో వివాదం కాస్త సద్దుమణిగింది. ఇంతలో సంగీత విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో.. విజయ్ – త్రిష రిలేషన్ ఆరోపణలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. విజయ్ ఇటీవలే రాజకీయాల్లోకి ప్రవేశించి తమిళగ వెట్రి కళగం పార్టీని స్థాపించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని ఆయన రాజకీయ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఈ సమయంలో వ్యక్తిగత జీవితంలో ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం ఆయన రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందా అనే చర్చ జరుగుతోంది. అయితే, విజయ్ అభిమానులు మాత్రం ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. విజయ్ తమిళ సినీ పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన నటుల్లో ఒకరు. ఆయన వ్యక్తిగత జీవితంపై వచ్చిన ఈ వార్త అభిమానులను కలవరపరిచింది. సోషల్ మీడియాలో అభిమానులు తమ స్పందనలు తెలియజేస్తున్నారు.

# ప్రేమ పెళ్లిపై సోదరుడి కర్కశం

## యువకుడిపై స్నేహితులతో కలసి దాడి

## ప్రాణాపాయ స్థితో గాంధీలో చికిత్స

**భువనగిరి అక్షర కలం,**

ప్రేమించి పెళ్లి చేసుకున్న యువకుడిపై హత్యాయత్నం జరిగింది. తన చెల్లిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని యువకుడిపై ఓ వ్యక్తి చంపేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారంలో చోటుచేసుకుంది. ప్రస్తుతం బాధితుడు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. హైదరాబాద్‌లోని నేరెడ్‌మెట్ ప్రాంతానికి చెందిన అజయ్, రామలింగంపల్లికి చెందిన యువతి గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. ఇటీవల మూడు రోజుల క్రితం వీరిద్దరు వివాహం చేసుకున్నారు. ఈ క్రమంలో అజయ్‌పై యువతి సోదరుడు పగ పెంచుకున్నాడు. బుధవారం యువతి మొబైల్ నుంచి రామలింగంపల్లికి రావాలంటూ అజయ్‌కి ఆమె సోదరుడు మెసేజ్ చేశాడు. తనను తన ప్రియురాలే పిలిచిందని భావించిన అజయ్ రామలింగంపల్లికి వెళ్లాడు. ఆ గ్రామ శివార్లలోకి రాగానే యువతి సోదరుడు అజయ్‌పై విచక్షణా రహితంగా దాడి చేశాడు. యువతి సోదరుడు, అతని స్నేహితులు అజయ్ కళ్లలో కారం చల్లి... అనంతరం కత్తులతో దాడి చేశారు. అజయ్‌పై 14 సార్లు కత్తితో దాడికి పాల్పడ్డారు. అపస్మారక స్థితిలో పడిపోవడంతో చనిపోయాడని భావించి అక్కడి నుండి వెళ్ళిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకున్నారు. తీవ్ర గాయాలతో పడి ఉన్న అజయ్‌ని గాంధీకి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సౌమ్య కుటుంబానికి విశ్రాంత ఉద్యోగుల బాసట

**హైదరాబాద్,**

విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ శాఖ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అండగా నిలిచింది. అసోసియేషన్ సభ్యులు తమ ఒక రోజు పెన్షన్ మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు రూ.2.80 లక్షల చెక్కును ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సౌమ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కష్టకాలంలో ఉన్న ఒక సహోద్యోగి కుటుంబానికి విశ్రాంత ఉద్యోగులు తమ పెద్ద మనసుతో అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. అంకితభావంతో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం ఇప్పటికే రూ. కోటి ఆర్థిక సాయంతో పాటు, ఆమె సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించిందని గుర్తుచేశారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఎక్సైజ్ సిబ్బంది కృషిని ప్రభుత్వం గుర్తిస్తుందని, వారికి అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బదిలీల పక్రియకు మోక్షం లభించనుందని మంత్రి జూపల్లి వెల్లడించారు. వారం రోజుల్లోగా సుమారు 2,500 మంది కానిస్టేబుళ్ల బదిలీలను పూర్తి చేస్తామని, అనంతరం ఇతర హోదాల్లోని అధికారుల బదిలీలను దశలవారీగా చేపడతామని వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో చిన్నారి మృతి చెందడం పట్ల మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారని, మిగిలిన వారి కోసం గాలిస్తున్నారని తెలిపారు. తెలంగాణను దేశీ, విదేశీ పర్యాటకులకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నూతన పర్యాటక విధానం ద్వారా వాటర్ స్పోర్ట్స్, ఎకో, వెల్నెస్ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. పర్యాటక ప్రాంతాలకు వెళ్లే రహదారుల వెంట పర్యాటకులకు సమాచారం అందించే సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు ముకుంద రెడ్డి, ప్రతినిధులు విష్ణు స్వరూప్ రెడ్డి, నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సౌమ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# మమతా బెనర్జీ కళ్లు తెరవాలి !

**బెంగాల్లో సర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అక్కడ జ్యుడిషియల్ అధికారుల అజమాయిషీలో జరగాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటే సర్ ప్రక్రియను అడ్డుకోరాదని మమతా బనర్జీకి సుప్రీం గట్టిగానే సూచించింది. నిజానికి సర్ ప్రక్రియ ద్వారా ఓట్లను సంస్కరించడం అవసరమే. తమిళనాట లక్షల్లో ఓట్లు తొలగించారు. గుజరాత్‌లోనూ తొలగించారు. ఇప్పుడు దక్షిణాదిలో కూడా సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ క్రమంలో ఓట్లు తొలగింపు వల్ల ఎవరైనా తమ ఓటు నిజంగానే కోల్పోతే వారి పక్షాన ప్రభుత్వం పోరాడాలి. అంతే తప్ప అడ్డుకోవడం సరికాదు. ఇదేదో రాజ్యాంగ విఘాతం కలిగించారన్న రీతిలో ప్రచారం చేయడం విపక్షాలకు తగదు. ఎన్నికల కమిషన్ ఏం చేసినా, ఎలా చేసినా విమర్శించే విపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకెపార్టీలు తీవ్రంగా అడ్డుపడు తున్నాయి. బ్యాలెట్ బాక్స్ లతో ఓటింగ్ విధానం ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతికి మారాక కొన్ని ఎన్ని కల వరకూ బాగా నడిచిందని ప్రశంసలు ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ఆ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని ఘోషిస్తున్నాయి. పార్టీ ఏదైనా తమకు ఓటింగ్ అనుకూలంగా రాకపోయి ఓటమిపాలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ పక్రి యలో లోటుపాట్లు ఉన్నందునే తాము ఓడిపోయామని విమర్శలు గుప్పిస్తున్నారు.**

విపక్ష పార్టీలు తమ స్థానాలు మారినా విమర్శలకు వెనుకాడడం లేదు. 'సర్' పేరెత్తితేనే విపక్షాల్లో అదీ అతి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ అపచారం జరిగిందని అంటున్నారు. ఇలా కాకుండా ఎక్కడైనా ఓట్ల తొలగింపుతో ఎవరైనా నష్టపోతే దానిని ఆధారంగా చేసుకుని పోరాడాలి. కానీ మొత్తం ప్రక్రియనే వ్యతిరేకించడం ద్వారా రాజ్యాంగాన్ని తృణీకరిస్తున్నాయని గుర్తించాలి. సుప్రీం ఇచ్చిన ఆదేశాలు లేదా సూచనలు ఆయా రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇంకా సర్ ప్రక్రియను అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచన నుంచి రాజకీయ పార్టీలు బయటపడాలి. ఎన్నికల కమిషన్ పై సవాల్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై తమ నిరసన ధ్వనులను పెంచుతున్నాయి. ఒకపక్క ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళ నాడు, కేరళ వంటి రాష్ట్రాలలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టగా కాంగ్రెస్ అధ్యక్షు డు రాహుల్గాంధీ, 'ఓట్ చోరీ' ప్రచార కార్యక్రమాన్ని బహుళ ప్రచారం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల్లో చతికిలపడినా ఓటరు జాబితా విషయంలో రాజీ పడేది లేదనే ధోరణిలో ముందుకు కదులుతున్నారు. బీహార్లో 'సర్' కార్యక్రమం చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్ను కాంగ్రెస్ పార్టీ విపరీ తంగా ఆరోపణలు గుప్పించింది. ఎన్నికల కమిషన్ తన ధోరణిలో తనప్రణాళిక ప్రకారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టింది. ఎన్నికలు సజావుగానే నడిపించింది. బీహార్లో అప్పటికే అధికారంలో ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. అంటే విపక్షాల అభ్యంతరాలు ఎవరినీ కదిలించలేదన్నది సుస్పష్టం. అయినా కాంగ్రెస్ తదితర పక్షాలు తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న ధోరణిలో తమ పిడివాదంతో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించే నినాదంతో కాంగ్రెస్ సంతకాల సేకరణ చేస్తోంది. బీహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఆలోచనలో మార్పు తెచ్చుకోగలదని అందరూ భావించారు. కానీ అలా జరుగలేదు. కనీసం ఆది నుంచీ ఒకే మాటమీద వ్యవహా రాన్ని నడిపిస్తున్నారు. బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడడం వంటివి ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీలు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నాయన్నది కాంగ్రెస్ ఆరోపణలు. బిజెపి ఓటర్లకు ఆయా నియోజక వర్గాల్లో నగదు పంచుతున్నా చర్యలు తీసుకోకుండా, ఇసి



సహకరిస్తోందని విపక్షాలు గట్టిగా నమ్ముతున్నాయి. తాజాగా పశ్చిమ బెంగాల్లో ఓటర్ల జాబితా సవరణ మొదలైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఎన్నికల కమిషన్పై రుసరుసలాడుతున్నారు. దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఒక ఉద్దేశపూర్వక కుట్రగా అభివర్ణించారు. బీహార్ లో 'సర్' అమలులో విజయవంతమైన కార్యక్రమంగా రూపొందించి దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేప ట్టేందుకు ఇసి నిర్ణయం తీసుకుందంటే అది ఎంతోమంచి కార్యక్రమమేననుకోవాలి. అయినా బిజెపియేతర ఇండియా కూటమిలు ప్రధానపక్షమైన కాంగ్రెస్ఎన్నికల కమిషన్ వివవరణలను ఆకళింపు చేసుకోలేకపోయింది. దానికితోడు దేశవ్యాప్త 'సర్' విచారణ కోసం నియమితులైన 16మంది బిఎల్ఎలు ఒత్తిడి వల్లనే మరణించారన్న వార్తలను ఆసరాగా చేసుకుని ఇసి ఒత్తిడిలపై కాంగ్రెస్ ధ్వజమెత్తింది. పశ్చిమ బంగలోని ధులగోరి, బిరాటి, న్యూటేన్ ఘసురి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బంగ్లా దేశీయులు ఓటర్ల జాబితా ఏరివేతలో తగు పత్రాలు చూపలేక అక్రమంగా వలస వచ్చినట్లు తేలినవారంతా ఇప్పుడు బంగ్లాదేశ్ దారిపట్టారు. ఇప్పుడీ కార్యక్రమం వలన పశ్చిమ బెంగాల్లో సంక్లిష్ట పరిస్థితులేర్పడ్డా యి. బంగ్లాదేశ్ నుంచి వచ్చి బెంగాల్లో ఉండేవారి పత్రా లను చూసే పనిని బిఎస్ఎఫ్ జవాన్లకు అప్పగించారు. వెనక్కివెళ్లే సమయంలోనూ వీరే వారిపత్రాలను పరిశీ లించి పోలీసులకు పంపాల్సి ఉంటుంది. ఈ పక్రియ ఎంతో కష్టమైనది. సుదీర్ఘమైనది. బంగ్లాదేశీయుల రివర్స్ మైగ్రే షన్తో బెంగాల్ పోలీసులు సతమత మవుతున్నారు. సరైన పత్రాలు లేనివారిని నిర్బంధించి జైల్లోపెట్టే పరిస్థితి ఉంది. నిజానికి బంగ్లాదేశీయులు పశ్చిమ బెంగాల్లో ప్రవేశించిన పుడు దళారీల ద్వారా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు, ఓటరు ఐడీలతో ప్రవేశించారు. ఇప్పుడు అలాంటి ఎన్నీ బయటపడి పత్రాలన్నీ నకిలీవని తేలుతున్నందున మమతా బెనర్జీ సిగ్గుపడాలి.

# రెవెన్యూ శాఖను భ్రష్టు పట్టించింది కెసిఆర్ ప్రభుత్వమే

**ధరణి పేరుతో పేరుతో దోచుకున్న కెసిఆర్ కుటుంబం**

**పదేండ్లు పట్టించుకోని హరీష్ రావు కు తహశీల్దార్ కార్యాలయంలో డ్రామాలు**

**డిసీసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 27:**



చిన్నకోదూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే రెవెన్యూ వ్యవస్థలో భారీగా అవినీతి, అక్రమాలు జరిగాయని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే హరీష్ రావు ఏనాడు తహశీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేయలేదని, అధికారం పోయాక తనిఖీలు చేపట్టడం సిగ్గు చేటు అన్నారు. సాదా బైనామా దరఖాస్తులు బీఆర్ఎస్ పాలనలోనే పెండింగ్లో ఉన్నాయన్నారు. ధరణీ పేరుతో కెసిఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు పేదల భూములు లాక్కొని, కోట్ల రూపాయల అవినీతి చేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి అక్రమాలను సరి చేసి భూభారతిగా అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగానేరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులూ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ మాజీ కార్యదర్శి కల్లూరి నర్సింలు, నాయకులూ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి మహేందర్ రెడ్డి, కోరిమి రాజు, ఒగ్గు కిసాన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఇల్లు అనేది ఓ కల

**కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం**

**ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ**

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 27:**



సిద్దిపేట అర్బన్ మండలం బక్రి చెప్యాల గ్రామంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద మంజూరు అయినా పర్శరాములు నూతన గృహాన్ని ప్రారంభించిన సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ మాట్లాడుతూ పేద ప్రజలకు ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదు, అది వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి అర్హ కుటుంబానికి గృహ కలను సాకారం చేస్తూ, సామాన్య ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతుందని తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాస అంజన్న, డీసీసీ మహిళ అడగ్యక్షులు ముద్దం లక్ష్మి, అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి, నాంచారుపల్లి సర్పంచ్ నర్సింహా రెడ్డి మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చెన్నూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**ఎప్పుడు దాడులను ప్రోత్సహించలేదు**

**రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27:**

జిల్లాలోని చెన్నూరు మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో సమన్వయంతో పని చేసి, మున్సిపాలిటీనీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. చెన్నూరు మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్, పెద్దింటి పద్మ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా చెన్నూరు నియోజకవర్గంలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తండ్రి గోనె పోషం ఇటీవల మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చెన్నూరు పట్టణంలో ఇటీవల మృతి చెందిన ఒద్ది కిరణ్ కుటుంబ సభ్యులను సైతం పరామర్శించారు. అదేవిధంగా చెన్నూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుద్దాల గ్రామ సర్పంచ్ డొంగరి స్వప్న ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మందికి పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పదవి బాధ్యతల స్వీకరణ మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, ముందుగా చెన్నూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించి, మున్సిపాలిటీలో తమకు బాధ్యతలు అప్పగించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కౌన్సిలర్లు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. చెన్నూరు మున్సిపాలిటీలో సుమారు 50 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అనేక వార్డుల్లో బోర్ వెల్స్, సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమృత్ 2.0 పథకం కింద ఇంటింటికి తాగునీరు అందజేస్తామని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పేరిట నిధులను దుర్వినియోగం చేసిందని విమర్శించారు. చెన్నూరు పట్టణ ప్రజలకు గోదావరి నుంచి శుద్ధ జలాల పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. త్వరలో పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు సైతం చేపడతామన్నారు. పట్టణంలోని కుల సంఘాల భవనాల నిర్మాణానికి ఇప్పటికే నిధులు కేటాయించినట్లు తెలిపారు. మరో ఆరు నెలల్లో గోదావరి ఇసుకను అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మారెమ్మవాడలో రహదారి సమస్యను పరిష్కరించామని గుర్తుచేశారు. మున్సిపాలిటీలో 100 కొత్త ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కేబినెట్‌లో చర్చలు జరిపినట్లు తెలిపారు. దేవులవాడ, బబ్బేరు, చెలుక గ్రామాల రైతులకు సుమారు 18 కోట్ల రూపాయల పరిహారం మంజూరు చేసి, పంపిణీ చేసినట్లు వివరించారు. మే నెలలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించడం జరుగుతుందన్నారు. కోటి ఇరవై లక్షల రూపాయలతో శ్మశానవాటిక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. క్యాతనపల్లి సంఘటనపై మంత్రి వివేక్ స్పందిస్తూ తాను ఎప్పుడూ దాడులను ప్రోత్సహించలేదని స్పష్టం చేశారు.



గడచిన రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎవరిని అకారణంగా అరెస్టు చేసింది లేదన్నారు. క్యాతనపల్లి చైర్ పర్సన్ ఎన్నిక సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు తమపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేశారని విమర్శించారు. బిఆర్ఎస్ రాళ్ల దాడిలో ఒక కానిస్టేబుల్ కు, ఒక కాంగ్రెస్ కార్యకర్తకు తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛగా జరిపించామన్నారు. శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వెళ్తున్న తమపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తన అనుచరులతో కలిసి రాళ్లు ట్రాఫిక్ కోన్ లతో దాడి చేశారని ఆరోపించారు. గతంలో భూకబ్జాలు, దందాలు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం మందమర్రి పట్టణంలో బిఆర్ఎస్ రాళ్ల దాడిలో గాయపడిన కాంగ్రెస్ నేత జావిద్ ఖాన్ ను అతని ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం మండలంలోని పులిమడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు నీలయ్య నివాసంలో నూతన వధూవరులు ఇందు – సాయి కిషోర్ నాయక్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి మైసం పల్లి గ్రామం కి వచ్చి చూడు కాళేశ్వరం నీళ్లు వస్తున్నాయ రావా తెలుస్తుంది

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 27:**



నంగునూర్ మండలం మైసం పల్లి గ్రామం లో జరుగుతున్న శ్రీ పెద్దమ్మ దేవాలయ ఉత్సవాలకు హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని నిర్మించుకోవాలన్న ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరిందన్నారు. ఒకప్పుడు ఊర్లోకి వస్తే నర్మెట్ట నుండి మాది మాకు గ్రామ పంచాయతీ కావాలని అడిగేవారు. అప్పుడు రోడ్లు కూడా మంచిగ ఉండేవి కాదని ఇప్పుడు మైసంపల్లి గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసుకొని గల్లి గల్లికి సీసీ రోడ్లు, అభివృద్ధి పనులు చేసుకున్నామని చెప్పారు. ఈ పెద్దమ్మ గుడి కట్టుకుంటాం అని గ్రామ పెద్దలు వస్తే 10 లక్షలు నా వంతుగా ఆనాడు ప్రభుత్వం నుండి మంజూరు చేపించిన అదే విధంగా గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం కోసం రూ.50 లక్షలు అందజేయడంజరిగిందన్నారు. ఒకప్పుడు మనది కరువు ప్రాంతం నీళ్లు అసలు ఉండకపోవు. కానీ కాలేశ్వరం వల్ల మన ప్రాంతం కి ఒక కల వచ్చింది ఇవాళ రెండు పంటలకు నీళ్లు అందుతున్నాయి. అంటే కెసిఆర్ కట్టిన కాళేశ్వరం తోనే సాధ్యం అవుతుంది. కెసిఆర్ ఆశీస్సులతో నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా ప్రారంభమైంది. నిజంగా నా జన్మ ధన్యమైంది అనిపించింది. మైసంపల్లికి ఎప్పుడూ వచ్చినా బిందెలు అడ్డుపెడుతుండే ఇప్పుడు ఎండాకాలంలో కూడా కాలువల్లో నీళ్ళు చూస్తున్నాం. కాళేశ్వరంతో ఒక్క ఎకరాకు నీళ్ళైనా అందుతున్నాయా అని రేవంత్ అంటుండు ఆయనను ఏమనాలి? మన మైసంపల్లి లో ఉన్న నీళ్ళని ఏమనాలి. దా మైసం పల్లి కి వచ్చి చూడు రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లు పారుతున్నాయ లేద తెలుస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టుకున్నాం కనకనే 80 వేల ఎకరాల్లో సిద్దిపేటలో పంట పండుతున్నది. ఆనాడు కరోనా వచ్చినా కెసిఆర్ రైతుబంధు ఆపలేదు. ఇప్పుడు మార్చి వచ్చింది అయినా రైతుబంధు పత్త లేదు. మొత్తం ఐదు పంటల్లో మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టిండు. సగం రుణమాఫీ అయింది. కేసీఆర్ ఉన్నప్పుడు యూరియా మన ఇంటి దగ్గరికి వచ్చేది. ఇప్పుడు యూరియా కావాలంటే లెక్కలేనన్ని తిప్పులు ఉన్నాయి. కెసిఆర్ స్వయంగా రైతు కాబట్టి ఒక్కొక్కటిగా రైతులను ఆదుకున్నడు రెండేళ్లలో సీన్ రివర్స్ అయిపోయింది.

**కాంగ్రెస్ వచ్చినాక చేప పిల్లలు వేసుడే బంద్**

అయిపోయిందన్నారు. ఏది సక్కగా లేదు. బతుకమ్మ చీరలు బంద్ అయినయ్, కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. కల్యాణలక్ష్మి బంద్ అయిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు ఎంత మంచిగా ఉండే. ప్రజలకు అన్ని విషయాలు అర్థమవుతున్నాయని చెప్పారు. అబద్దాలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు హరీష్ రావు ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి తో పాటు మండల బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మారుతి ఈ విటారాను లాంచ్ చేసిన ఎంపి ఈటెల రాజేందర్

**మేడ్చల్, ఫిబ్రవరి 27 (అక్షరకలం):**

మారుతి సుజుకి నెక్సా వారు అందుబాటులోకి తెచ్చిన ఈ విటారా కారును వారి చార్జింగ్ పాయింట్లలో సంవత్సరం పాటు ఉచితంగా కారు కొనుగోలు చేసిన కస్టమర్లు చార్జ్ చేసుకునేలా వీలు కల్పించడం మంచి నిర్ణయం అని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధి జాతీయ రహదారి పక్కన ఉన్నటువంటి మారుతి సుజుకి నేక్స షోరూం లో శుక్రవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని దీప ప్రజ్వలన చేసిన అనంతరం ఈ విటారా కార్ ను ప్రారంభించారు. అనంతరం షోరూం యాజమాన్యం ఎంపీ ఈటెల ను శాలువతో సత్కరించారు. కార్ యొక్క ఫీచర్స్ ను ఆటో ఫిన్ లిమిటెడ్ డీలర్షిప్ ఎండి వరుణ్ జైన్ ఎంపీ ఈటలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆటో ఫిన్ లిమిటెడ్ డీలర్స్ ఎండీ వరుణ్ జైన్, సీఈఓ హరి రామ్ సింగ్, మేనేజర్ జీకే రోశయ్య, బిజెపి నాయకులు గౌరారం జగన్ గౌడ్, మేడ్చల్ సర్కిల్ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్, మహిళా భాగం నాయకురాలు హేమలత రెడ్డి, రాజు నాయక్, రాజేష్, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, కృష్ణ గౌడ్, శాంతన్ గుప్తా, మహేష్, ప్రేమ్ దాస్, వంశీ విజయ్, శ్రీనివాస్, హరిబాబు, రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక

ఆట

# ఐదో ర్యాంక్ దక్కించుకున్న ఇషాన్



**ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్?లో టీమ్ఇండియా యువ సంచలనం ఇషాన్ కిషన్ గతకొన్ని రోజులుగా రాకెట్? స్పీడ్?లో దూసుకెళ్తున్నాడు. బ్యాటింగ్? విభాగంలో గతనెల టాప్ -50లో కూడా లేని ఇషాన్, తాజా ర్యాకింగ్స్?లో ఏకంగా టాప్ -5లోకి దూసుకొచ్చేశాడు. రెండేళ్ల తర్వాత ఇంటర్నేషనల్ క్రికెట్?లో రీఎంట్రీలో న్యూజిలాండ్?తో రెచ్చిపోయిన అతడు, ప్రస్తుత టీ20 వరల్డ్?కప్?లోనూ రాణిస్తున్నాడు. దీంతో లేటెస్ట్ ర్యాకింగ్స్‌లో ఇషాన్ మరో మూడు స్థానాలు మెరుగుపర్చుకొని ఐదో ర్యాంక్ దక్కించుకున్నాడు. మరోవైపు యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ టాప్ 5 నుంచి చోటు కోల్పోయాడు. టీ20 వరల్డ్?కప్?లో పేలవ ప్రదర్శన కొనసాగిస్తున్న తిలక్? తాజా ర్యాంకింగ్స్?లో మూడు స్థానాలు దిగజారిపోయాడు. దీంతో ప్రస్తుతం అతడు ఏడో స్థానంలో కొనసాగుతున్నాడు.**

ఇక సౌతాఫ్రికా సెన్సేషన్ ప్లేయర్ డివాల్డ్ బ్రేవిస్ ఏకంగా 10 స్థానాలు ఎగబాకాడు. ఫలితంగా అతడు టాప్ 10లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇక టీమ్ఇండియా ఓపెనర్ అభిషేక్ శర్మ టాప్?లోనే కొనసాగుతున్నాడు. ప్రస్తుత వరల్డ్?కప్?లో తిలక్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. వన్?డౌన్?లో బరిలోకి దిగుతున్నా ఇప్పటిదాకా అతడి నుంచి పెద్ద ఇన్నింగ్స్ రాలేదు. మొత్తం 5 మ్యాచ్?ల్లో అతడు కేవలం 107 పరుగులే చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 118 మాత్రమే ఉండడం గమనార్హం. దీంతో జింబాబ్వేతో సూపర్ 8 మ్యాచ్?లో అతడి ప్లేస్ డేంజర్?లో పడింది. అతడిని పక్కన పెట్టేసి ఇంకో ఆటగాడికి అవకాశం ఇవ్వాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.ఇషాన్ కిషన్ ఈ టోర్నీలో రాణిస్తున్నాడు. ఇప్పటిదాకా 5 మ్యాచ్?ల్లో 35 సగటుతో 176 పరుగులు చేశాడు. 193.41 స్ట్రైక్ రేట్?తో 19 ఫోర్లు, 11 సిక్స్?లు బాదాడు. ఈ వరల్డ్?కప్?లో భారత్ తరఫున కెప్టెన్ సూర్యకుమార్ (180 పరుగులు) అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్?గా కొనసాగుతున్నాడు. సూర్య తర్వాత టీమ్ఇండియా తరఫున అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్ ఇషాన్ కిషనే! అలాగే భారత్ యార్కర్ కింగ్ జస్ప్రీత్ బుమ్రా ఏడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. దీంతో టాప్ 10లోకి ఎంటర్ అయ్యాడు. ప్రస్తుతం 669 రేటింగ్స్?తో ఎనిమిదో స్థానంలో కొనసాగుతున్నాడు. వెస్టిండీస్ బౌలర్ మ్యాథ్యూ ఫోర్డే ఏకంగా 23 స్థానాలు ఎగబాకాడు. అతడు 679 రేటింగ్స్?తో ఏడో స్థానం దక్కించుకున్నాడు. ఇక వరుణ్ చక్రవర్తి (790 రేటింగ్స్) టాప్?లోనే కొనసాగుతున్నాడు.ఆల్?రౌండర్ల విభాగానికి వస్తే, జింబాబ్వే కెప్టెన్ సికిందర్ రజా ఒక స్థానం మెరుగుపర్చుకొని టాప్?లోకి దూసుకెళ్లాడు. అతడు ప్రస్తుతం 294 రేటింగ్స్?తో అగ్రస్థానంలో ఉన్నాడు. ఇన్ని రోజులు టాప్?లో ఉన్న పాక్ క్రికెటర్ సైమ్ అయూబ్ రెండో స్థానానికి పడిపోయాడు. భారత్ స్టార్ ఆల్?రౌండర్ హార్దిక్ పాండ్య 272 రేటింగ్స్?తో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

# ఇంగ్లాండ్ నేరుగా సెమీ ఫైనల్‌లోకి ఎంట్రీ

2026 టీ20 ప్రపంచకప్ సూపర్-8 దశలో భాగంగా మంగళవారం పల్లెకెలేలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన కీలక మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై 2 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్? విజయం సాధించింది. దీనితో నేరుగా సెమీఫైనల్?కు చేరుకుంది. ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ వీరోచిత సెంచరీతో జట్టును గెలిపించి హీరోగా నిలిచాడు. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్?కు ఓపెనర్లుగా సాహిబ్‌జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్ మ్యాచ్?ను ఆరంభించారు. సైమ్ అయూబ్ 7 పరుగులు చేయగా, సల్మాన్ ఆఘా 5 పరుగులు చేసి ఔట్? అయ్యాడు. బాబర్ అజామ్ (25) పరుగులు చేశాడు. ఇందులో 7 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టారు. ఫఖర్ జమాన్ (25) పరుగులు, షాదాబ్ ఖాన్ 23 పరుగులు చేశారు. పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 164 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇంగ్లండ్ బౌలర్లలో లియామ్ డాసన్ 3 వికెట్లు తీయగా, జోఫ్రా ఆర్చర్, జామీ ఓవర్టన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం 165 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ఫేలవంగా ఆరంభించింది. ఇన్నింగ్స్ తొలి బంతికే ఫిల్ సాల్ట్ వికెట్ కోల్పోవడంతో ఇంగ్లాండ్ మంచి ఆరంభాన్ని మొదలుపెట్టలేక పోయింది. జోస్ బట్లర్ (2), టామ్ బంటన్ (2), జాకబ్ బెథెల్ (8), సామ్ కరన్ (16) వికెట్లు తక్కువ పరుగులకే ఔట్ కావడంతో ఒకానొక దశలో కష్టాల్లో పడింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్, విల్ జాక్స్ కలిసి స్కోర్ పెంచడానికి ప్రయత్నించారు. కెప్టెన్ హ్యారీ బ్రూక్ కేవలం 50 బంతుల్లోనే 100 పరుగులు (10 ఫోర్లు, 4 సిక్సర్లు) బాది ఇంగ్లాండ్‌ను విజయతీరాలకు చేర్చాడు. చివరి ఓవర్లలో షాహీన్ అఫ్రిది (4 వికెట్లు) విజృంభించడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. జోఫ్రా ఆర్చర్ చివరి వరకు బౌండరీ కొట్టి తన జట్టుకు విజయాన్ని సాధించాడు. 19.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన ఇంగ్లాండ్ 2 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్? పాక్?పై విజయం సాధించింది. ఈ విజయంతో ఇంగ్లాండ్ టీ20 ప్రపంచకప్?లో సెమీఫైనల్స్‌కు చేరుకుంది. హ్యారీ బ్రూక్ తన ఆల్ రౌండ్ ప్రదర్శనకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ పురుషుల టీ 20 ప్రపంచ కప్‌లో సెంచరీ సాధించిన మొదటి కెప్టెన్‌గా రికార్డును సృష్టించాడు. ఇంతకుముందు, ఈ రికార్డు 2010లో భారత్‌తో వెస్టిండీస్? తలపడినప్పుడు నమోదైంది. టోర్నమెంట్ చరిత్రలో క్రిస్ గేల్ చేసిన అత్యధిక స్కోర్? 98.ఈ విజయంతో ఇంగ్లాండ్ వరుసగా ఐదో సారి టీ20 ప్రపంచ కప్లో సెమీఫైనల్స్?కు చేరుకుంది. 2016లో వెస్ట్? ఇండీస్?తో జరిగిన టోర్నమెంట్ ఫైనల్లో ఓడిపోయినప్పుడు ఈ పరంపర ప్రారంభమైంది. అయితే ఇంగ్లాండ్? 2021, 2024లో సెమీస్ నుంచి నిష్క్రమించింది, కానీ 2022లో ఛాంపియన్లుగా గెలిచింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



# మార్చి 4న ఆహాలోకి ఓంశాంతి శాంతి శాంతిః

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఓటీటీలోకి రాబోతుంది. ఇటీవలే ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం డిజిటల్ వేదికగా రాబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. మలయాళంలో సంచలన విజయం సాధించిన 'జయ జయ జయ జయ హే' చిత్రానికి అధికారిక రీమేక్‌గా తెరకెక్కిన ఈ సినిమా, మార్చి 4 నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ ఎ÷-లాట్‌ఫారమ్ 'ఆహా'లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. అయితే ఆహా గోల్డ్ సబ్‌స్క్రైబర్లకి మాత్రం ఒకరోజు ముందుగానే అందుబాటులోకి రాబోతున్నట్లు తెలిపింది. ఏఆర్ సజీవ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో భర్త వేధింపులను ఎదిరించి తన ఆశయాల కోసం పోరాడే ఇల్లాలు ప్రశాంతి పాత్రలో ఈషా రెబ్బా, ఆమె భర్త ఓంకార్ నాయుడుగా తరుణ్ భాస్కర్ నటించారు. జనవరి 30న థియేటర్లలో విడుదలైన ఈ మూవీలో బ్రహ్మాజీ, రోహిణి, శివన్నారాయణ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు.

# తమిళ మూవీలో వైష్ణవి చైతన్య



తెలుగులో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన బేబి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది వైష్ణవి చైతన్య . ఈ భామ ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో మరో సినిమా చేస్తూ బిజీగా ఉంది. కాగా ఈ బ్యూటీ ఇక తమిళంలో కూడా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. వైష్ణవి చైతన్య, పాపులర్ కోలీవుడ్ కంపోజర్ కమ్ యాక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా తెరకెక్కబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తాజా కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ భామ ఇప్పటికే తమిళంలో అజిత్ కుమార్ నటించిన వలిమైలో కామియో రోల్‌లో మెరిసింది. ఇదే నిజమైతే వైష్ణవి చైతన్యకు తమిళంలో హీరోయిన్‌గా తొలి సినిమా ఇదే కానుంది. మొత్తానికి వైష్ణవి చైతన్య బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో సౌతిండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఐడెంటిటీ తెచ్చుకోవాలనే ప్రయత్నంలో బిజీగా ఉన్నట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. రానున్న రోజుల్లో వైష్ణవి చైతన్య నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.

# టాలీవుడ్‌లోకి హాలీవుడ్ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ

తెలుగు సినీ ఇండస్ట్రీలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కడానికి సిద్ధమైంది. ఇప్పటికే పాన్‌ఇండియా సినిమాలతో దూసుకెళ్తున్న తెలుగు సినీ పరిశ్రమలో టెక్నాలజీపరంగా సరికొత్త అడుగుపడింది. 'అవతార్' సహా ఎన్నో హాలీవుడ్ సినిమాలను మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సాయంతో తీస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ తెలుగు మేకర్స్ ఈ సాంకేతికత కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. ఇప్పుడు హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఎంఅండ్ఎం క్యాప్ ల్యాబ్‌ను బుధవారం ఆవిష్కరించారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా రూపొందిస్తున్న 'వారణాసి'లోని కీలక సన్నివేశాలను అక్కడ తీసినట్లు తెలిపారు. అన్నపూర్ణా స్టూడియోస్, శోభు యార్లగడ్డ మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా ఈ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చాయి. గతంలో అన్నపూర్ణ స్టూడియోస్‌లోనే ఏర్పాటు చేసిన 'డాల్బీ సినిమా ప్రాసెస్' సౌకర్యాన్ని రాజమౌళి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ స్టూడియో కూడా ఆయన చేతుల మీదుగానే ప్రారంభమైంది. ఈ సందర్భంగా జక్కన్న మాట్లాడుతూ.. అంతర్జాతీయ సినీ నిర్మాణ సంస్థలకు భారత్ నుంచే అత్యుత్తమ సాంకేతిక నిపుణులు వెళ్తున్నారు. అయితే, ఆ అధునాతన సౌకర్యాలు మాత్రం మనకు ఉండటం లేదు. 'బాహుబలి', 'ఈగ' వంటి సినిమాలు తీస్తున్నప్పుడు మనకు గనుక మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సౌకర్య ఉంటే ఇంకా ఉత్తమంగా ఎలా చేయొచ్చా? అనుకునేవాడిని. ఇప్పుడు ఇది మనకు అందుబాటులోకి వచ్చింది. ఇండియన్ ఫిల్మ్‌మేకర్స్ ఆలోచనాధోరణి అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ స్టూడియోలను నేను సందర్శించా. ఏ అండ్ ఎం అద్భుతంగా టెక్నాలజీని అందిస్తోంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# హుజూర్నగర్ రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...

అక్షరకలం సూర్యాపేట

ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం హుజూర్నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్ల ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైతే ఎక్కువ మంది లేబర్ తీసుకొని పనులు పూర్తి చేసి మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడానికి సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ లో మధ్య గల అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ,



విద్యుత్ సరఫరా, మొక్కలు నాటడం, పెయింటింగ్ పనులు, స్ట్రీట్ లైట్స్ మొదలైన అన్ని రకముల పెండింగ్ పనులు పూర్తిచేయాలని ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి సిద్ధార్థ, మిషన్ భగీరథ ఇ.ఇ. కరుణాకర్ రెడ్డి, తాసిల్దార్ కవిత ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా అందాలి .. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

రెవెన్యూ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూమి రికార్డులు, పహాణీలు, ఆర్ఓఆర్ ఫైళ్లు, మ్యూటేషన్ దరఖాస్తులు, ధరణి భూభారతి నమోదు వివరాలను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రికార్డుల



నిర్వహణ పద్ధతిపై సూచనలు చేస్తూ, డిజిటల్ నమోదులను సకాలంలో అప్డేట్ చేయాలని చెప్పారు. రెవెన్యూ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కార స్థితిని కలెక్టర్ పరిశీలించారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు సమయానికి సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఉన్నారు.

# నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ కసరత్తు... ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కొరకు స్థలం పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ....





అక్షర కలం: నాగార్జునసాగర్

నిడుమనూరు మండలంలో ఊట్కూరు గ్రామం వద్ద శు క్రవారం నాడు నాగార్జునసాగర్ శాసన సభ్యులు జయ వీర్ రెడ్డితో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కేజీ నుండి పీజీ వరకు ఒకే ప్రాంగణంలో అన్ని కులాల వారికి సమగ్ర విద్యా సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని , పాఠశాలలో చిన్నారులు కిండర్ గార్డెన్ (ఖ+)లో చేరి డిగ్రీ , పీజీ పూర్తయ్యే వరకు నిరంతరాయంగా విద్యను కొనసాగించేలా రూపకల్పన చేశారన్నారు. ఆధునిక సౌకర్యాలతో, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉండే విధంగా నిర్మాణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. విశాలమైన, స్మార్ట్ క్లాస్ రూములు,ఆధునిక సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ లైబ్రరీ ,రీడింగ్ హాల్, విశాలమైన ప్లే గ్రౌండ్ మరియు క్రీడా మైదానాలు బాలురు, బాలికల కోసం వేర్వేరు హాస్టల్ భవనాలు, హైజీనిక్ డైనింగ్ హాల్ ఇందులో ఉంటాయన్నారు. పరిశీలించిన స్థలం విస్తీర్ణం, రవాణా సౌకర్యం, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల అనుకూలతలను కలెక్టర్ సమీక్షించారు. పాఠశాల నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించి, విద్యార్థులకు మంచి వాతావరణంలోవిద్యను అందించాలన్నారు. నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూర్ జై వీర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల జిల్లాలో విద్యా రంగానికి కొత్త దిశానిర్దేశం అవుతుందని అన్నారు. ఒకే ప్రాంగణంలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, సైన్స్ ఑ కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ లైబ్రరీ, విశాలమైన ప్లేగ్రౌండ్‌లు వంటి అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడే పాఠశాల నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలని అధికారులకు సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభమైతే విద్యా ప్రమాణాలు మరింత మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్కూల్ కి కావలసిన భూసేకరణ కోసం ఊట్కూరు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, నిడుమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకటి సత్యం, గ్రామ సర్పంచ్ వసుమతి, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజకు ఘన సన్మానం





అక్షరకలం దేవరకొండ

స్థానిక శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పులిజాల భవాని, గాజుల సావిత్రిలను ఘనంగా సన్మానించారు. శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ మెంబర్ కాశీనాథ్ చిలివేరు ముఖ్య అతిథిగా హాజరై వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ చిలివేరు మాట్లాడుతూ.. పద్మశాలి సమాజం రాజకీయంగా బలోపేతం అవుతూ రాజ్యాధికారం వైపు అడుగులు వేయడం శుభపరిణామన్నారు. చైర్‌పర్సన్ పున్న శైలజ మాట్లాడుతూ.. తన ఎదుగుదలకు సహకరించిన పద్మశాలి సమాజానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజ ఐక్యతకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 20 ఏళ్ల తర్వాత పద్మశాలీలకు ఈ గౌరవం దక్కడం గర్వకారణమని సభ్యులు కొనియాడారు. వనం జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్జీ కళాశాల విద్యార్థుల క్షేత్ర సందర్శన

## ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయం సందర్శన




అక్షరకలం నల్లగొండ

నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు ఫీల్డ్ విజిట్ లో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సందర్శించడం జరిగింది. యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఫిజిక్స్ నందు జరుగుతున్నటువంటి శాస్త్ర పరిశోధన ప్రయోగశాలలను డాక్టర్ జ్యోతి గారి ఆధ్వర్యంలో సందర్శించి అవగాహనను ఏర్పరచుకోవడం జరిగింది. ప్రొఫెసర్ మనోజ్ కుమార్ గారు విద్యార్థులతో మాట్లాడుతూ భౌతిక శాస్త్రాన్ని పరిశీలన దుక్కోణంలో చూసినప్పుడు పరిపక్వతను సాధించవచ్చును అని విద్యార్థులతో చర్చించడం జరిగింది. యూనివర్సిటీలో ఉన్నటువంటి అతి పెద్ద గ్రంథాలయాన్ని సందర్శించడం ద్వారా విద్యార్థులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో తాము కూడా ఈ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ కోసం ప్రయత్నిస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల భౌతికశాస్త్ర హెచ్ ఓ డి ఎం శ్రీనివాస్ రెడ్డి గారు, లెక్చరర్ వెంకట్ రెడ్డి , డాక్టర్ వి వెంకటేశం, మన్నెం వెంకటయ్య పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేళ విద్యార్థులకు అండగా గాజుల రాజేష్



అక్షరకలం దేవరకొండ

లయన్ ఎం.జె.ఎఫ్, డి.సి. గాజుల రాజేష్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థుల మధ్య సేవా కార్యక్రమాలు నిర్వహించి తన ఉదారతను చాటుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకొండ జెడ్పీహెచ్ఎస్ (బాలికల) పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 122 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. అంతేకాకుండా, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు కంప్యూటర్‌ను, బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు కూడా పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ మాట్లాడుతూ.. రాజేష్ ఎందరికో మార్గదర్శకుడని కొనియాడారు. రాజేష్ స్పందిస్తూ.. గత 30 ఏళ్లుగా పేద విద్యార్థుల ఉన్నతి కోసం తన వంతు కృషి చేస్తున్నానని, మానవ సేవయే మాధవ సేవగా భావిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. రేబక, క్లబ్ ప్రతినిధులు శిరందాస్ భాగ్యలక్ష్మి, గాజుల ఉషారాణి, మధుబాల, వనజ, శివపార్వతి, వనం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గుండ్లపల్లి మోడల్ స్కూల్‌లో ఘనంగా 'సైన్స్ డే' వేడుకలు

అక్షరకలం దేవరకొండ

స్థానిక గుండ్లపల్లి మోడల్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం భారీ ఎత్తున 'సైన్స్ డే' వేడుకలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు, ప్రయోగాలు వినూత్న నమూనాలను ప్రదర్శించనున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, సైన్స్ పట్ల ఆసక్తి ఉన్న ప్రజలందరూ ఈ ప్రదర్శనకు ఆహ్వానితులే. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. "భావి భారత శాస్త్రవేత్తలను ప్రోత్సహించేందుకు ఇదొక మంచి వేదిక. అందరూ విచ్చేసి విద్యార్థులను ఆశీర్వదించాలని" కోరారు.

# ప్రమాదానికి గురైన బాలికను పరామర్శించిన ఎమ్మెల్యే బాలునాయక్

అక్షరకలం దేవరకొండ

ప్రమాదవశాత్తు కంటికి గాయమై చికిత్స పొందుతున్న మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ కుమార్తె గీతికను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ పరామర్శించారు. నిన్న ఇంట్లో ఆడుకుంటుండగా కత్తెర గుచ్చుకోవడంతో, హైదరాబాద్‌లోని మెడివిజన్ ఆసుపత్రిలో గీతికకు ఆపరేషన్ జరిగింది. ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యే, బాలిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి, గీతికకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# నార్కట్‌పల్లి ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

## ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలని ఆదేశం

**అక్షరకలం : నకిరేకల్ నియోజకవర్గం**

గురువారం రోజు రాత్రి నార్కట్‌పల్లి పట్టణ పరిధిలోని నల్లగొండ చౌరస్తా జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బండల లారీ వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న మెడికల్ షాప్ దుకాణంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం రోజున ఉదయం ప్రమాద స్థలాన్ని ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలను అధికారుల ద్వారా తెలుసుకుని, సీసీ కెమెరా ఫుటేజీలు తదితర అంశాలపై సమగ్ర విచారణ చేయాలని ఆదేశించారు. ఎస్పీ ఘటన



స్థలంలో ఉన్న రోడ్డు నిర్మాణం, ట్రాఫిక్ నియంత్రణ పరిస్థితులు, హెచ్చరిక బోర్డుల లేమి తదితర అంశాలను పరిశీలించి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత రోడ్డు సేఫ్టీ అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా జంక్షన్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు పెంచడం, రాత్రి వేళల్లో మెరుగైన లైటింగ్ ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ సిబ్బంది పర్యవేక్షణ పెంచడం వంటి చర్యలను తక్షణం అమలు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులకు ఎస్పీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, రాత్రి వేళల్లో జాగ్రత్తగా వాహనాలు నడపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లగొండ శివరాం రెడ్డి, ఎస్.ఐ విష్ణు, స్థానిక సర్పంచ్ భరత్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సహోద్యోగులు

## మృతుని కుటుంబానికి ఆర్థికంగా చేయూత

**అక్షరకలం : చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో మృతి చెందిన మునుగోటి వెంకన్న కి తనతో పాటు పనిచేసిన ఉద్యోగులు ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి చేయూతనిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పంతంగి టోల్ ప్లాజా లో ఉద్యోగిగా పనిచేసి ఇటీవల అకాల మరణం చెందిన వెంకన్న కుటుంబానికి తోటి ఉద్యోగస్తులు, సిబ్బంది శుక్రవారం రోజున లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వారు మృతుని నివాసానికి వెళ్లి అతని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా లో పనిచేసిన సిబ్బంది పాల్గొన్నారు..

# నేడు నవభారత్ కళాశాల లో సైన్స్ దినోత్సవ వేడుకలు





**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు జరుపుతున్నామని జన విజ్ఞాన వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. “విద్యావిధానం లో శాస్త్రీయ దృక్పథం “ అనే అంశంపై జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ మువ్వా రామారావు, గ్రంథాలయ ఉద్యమ సంస్థ తెలంగాణ కన్వీనర్ ప్రభాకర్ చారి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడుతారని వారన్నారు. సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో సాంస్కృతిక , సైన్స్ మేజిక్ కార్యక్రమాలుంటాయని వారు తెలిపారు.

# బౌద్ధ శిల్ప సంపదను, సంస్కృతిని కాపాడాలి... ప్రముఖ రచయిత పున్నా కృష్ణమూర్తి....

**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ :--**

నాగార్జునసాగర్, ఫిబ్రవరి, 27: నాగార్జునసాగర్ కి ఇరువైపులా ఉన్న బౌద్ధ శిల్ప



సంపదను, ఆచార్య నాగార్జున కాలమనాటి శిల్ప సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందని ప్రముఖ రచయిత పున్న కృష్ణమూర్తి అన్నారు. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో దాసి సుదర్శన్ స్మారక చిత్ర కళానిలయం లో శు క్రవారం నాడు ధరణికోట నాగార్జునకొండ శిల్పకళ పై పరిశోదాత్మక పుస్తకం “అమరావతి ఆర్ట్ “ను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అమరావతి ఆర్ట్స్ (ధరణికోట), నాగార్జున కొండల చారిత్రక ప్రాముఖ్యతని కొనసాగించాలని కోరారు. ఆచార్య నాగార్జున కి సంబంధించిన శిల్పాలు లండన్ లోని మ్యూజియంలో అమరావతి ఆర్ట్ గ్యాలరీ పేరున వేలాది మందిని ఆకట్టుకుంటున్నాయని, ఇటువంటి శిల్ప సంపదకు నాగార్జునసాగర్ లో గుర్తింపు లేకపోవడం బాధాకర విషయమని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు తెలుగు రాష్ట్రాలలో అమరావతి, నాగార్జునకొండ చరిత్రతో సంబంధం ఉన్న సంస్థలు, వ్యక్తులు,రాజకీయపక్షాలు, రచయితలు, కవులు ఈ సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం మట్టి మనిషి వేలేపల్లి పాండురంగారావు, గ్రంథాలయ ఉద్యమనాయకులు కస్తూరి ప్రభాకర్, ప్రముఖ కార్టూనిస్ట్ నర్సింహా మాట్లాడుతూ దాసి సుదర్శన్ కళా నిలయంలో కళలు, సాహిత్యము,శిల్పకళలపై పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఏప్రిల్ 1వ తేదీన దాసి సుదర్శన్ రెండవ స్మారక వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లుగా తెలిపారు.అన్నారు. ఈ కార్యక్రమంలో దాసి సుదర్శన్ స్మారక కళానిలయం చైర్మన్ మోహన్ రాజు, సమత ప్రసాద్, కిరణ్మయి,విష్ణుమూర్తి, బాల ఈశ్వర్, స్వతంత్ర, గురువయ్య, సర్వారెడ్డి, టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ

**అక్షర కలం : చిట్యాల**



నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని ఏపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అయిన విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఉపాధ్యాయులుగా ఉండడం ఎంతో ఆనందంగా ఉందని , రోజు తమకు పాఠాలు చెప్పు గురువుల యొక్క కృషి అర్థమైందని తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు గ్రామ ఆరో వార్డు సభ్యురాలు సురిగి స్వప్న లింగస్వామి స్నాక్స్ బాక్సులు అందజేశారు. విద్యార్థులకు బహుమతులు అందించిన వారికి పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ ఉప సర్పంచ్ ఉప్పుల సైదులు, వార్డు సభ్యులు పాలెం శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి అంజయ్య, ఏ ఏ పీ సి చైర్మన్, వి పద్మ, ఉపాధ్యాయులు వి కృష్ణ, బి శివ, జి అనసూయ, వై సరిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలనలో ‘ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్’ వాడాలి

## వేసవి లో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## తాగునీటి సమస్యపై యుద్ధప్రాతిపదికన చర్యలు

## జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





వేసవిలో తాగునీటి సమస్య రాకుండా అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా చేపట్టిన పనులలో పురోగతి తీసుకురావాలన్నారు. రానున్న వేసవిలో మనుషులు, పశువులు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడకుండా మందస్తు కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలని, స్వచ్ఛంధ సంస్థల ద్వారా చలివేంద్రాలు ఏర్పాటు చేయించాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాల తనిఖీ నివేదికను ఎప్పటికప్పుడు సమర్పించాలని చెప్పారు.ప్రభుత్వ ప్రాధామ్య పథకాలకు సంబంధించిన నివేదికలు అప్డేట్ గా ఉండేలా చూసుకోవాలని అన్నారు.కార్యాలయ పనులలో సమయం వృధా కాకుండా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగించాలని, ఇందుకుగాను జిల్లా అధికారులందరూ కంప్యూటర్ వినియోగం పై కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. హాస్టల్లు, తహసిల్ ఆఫీసులు, ఎంపీడీవో కార్యాలయాలు, సంక్షేమ శాఖలు టీ – ఫైబర్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేలా చూడాలని, తద్వారా ఉచిత సేవలతోపాటు, పనులు సులభం అయ్యే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.

# నేషనల్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైన చిట్యాల విద్యార్థులు

**అక్షర కలం : చిట్యాల**



నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న వనిపాకల, ఎలికట్టే గ్రామాలలో చదువుతున్న నలుగురు విద్యార్థులకు నేషనల్ మెయిన్స్ అండ్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికయ్యారు. గత సంవత్సరం నవంబర్ లో జరిగిన జాతీయస్థాయి నేషనల్ మెయిన్స్ అండ్ స్కాలర్షిప్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం నిర్వహించింది. ఈ పరీక్షలో ఎలికట్టే గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పి హారిక, ఎస్ కావ్య శ్రీ, వనిపాకల గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న పి సంజన, ఎం సిరి ఉత్తమ ప్రతిభను కనబరిచి స్కాలర్షిప్ కు ఎంపికయ్యారు. వీరికి ఇంటర్మీడియట్ చదువు పూర్తి అయ్యేవరకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందనున్నాయి. ఈ సందర్భంగా వనిపాకల ప్రధానోపాధ్యాయులు , శ్రీనయ్య చారి, ఎలికట్టే ప్రధానోపాధ్యాయులు నరసింహ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రగతికి కలిసికట్టుగా పని చేయాలి

## బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27:**

జిల్లాలోని బెల్లంపల్లి పట్టణ ప్రగతికి మున్సిపల్ పాలకవర్గం, అందరం కలిసికట్టుగా పనిచేయాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు, వైస్ చైర్మన్ రంగంశెట్టి సత్యనారాయణ ల పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు మున్సిపల్ కమిషనర్, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ల పదవి స్వీకరణ అనంతరం వారిని ఎమ్మెల్యే శాలువతో ఘనంగా సన్మానించి, శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ, బెల్లంపల్లి గడ్డ కాంగ్రెస్ అడ్డా అని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు వార్డుల్లో పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరించాలని సూచించారు. నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుందని తెలిపారు. ప్రతి కౌన్సిలర్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్లంపల్లి మున్సిపల్ పాలకవర్గం సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, బెల్లంపల్లి



మున్సిపాలిటీ నూతనంగా గెలుపొందిన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి – రమేష్ బాబు, వైస్ చైర్మన్ రంగంశెట్టి సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మూచర్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలీ...

## రజక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం

**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ :--**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులుపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి 24 గంటల్లో తక్షణమే రిమాండ్ చేయాలని రజక సంఘం మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ బస్టాండ్ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం టౌన్‌అధ్యక్షులు భూష రాజుల కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న నేటికీ దళిత, గిరిజన, మైనార్టీ, బడుగు బలహీన వర్గాలపై దాడులు, హత్యలు అత్యాచారాలు, సాంఘిక బహిష్కరణలు కొనసాగుతున్నాయని, పండగలు ఉత్సవాలలో కులవివక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టంచడం, దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారము ప్రదర్శించడంవల్ల ఈ ఘటన జరిగిందన్నారు, ఎస్సీ నాయకులు ఆదాసు విక్రమ్ మాట్లాడుతూ దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, సుమారు మూడున్నర గంటలపాటు గణేష్ అనే యువకుడిని చితక బాధారని చెప్పారు. తన భర్తను కొట్టవద్దని తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మౌనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్క డానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదు రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండి అని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగంలా రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారని చెప్పారు ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు



సంఘటన ఈ నెల 18న జరిగితే పోలీసులు బాధితులే అగ్రకుల పెత్తందారులపైన దాడి చేసినట్లుగా బాధితులపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని, ఈ ఘటనలో పాల్గొన్న వాళ్లందర్నీ తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఊర శ్రీనివాస్ .సిరికొండ మధు. దళిత సంఘం నాయకుడు ఆదాస విక్రం, కిషోర్, రామదాసు, అందుగుల రాజీవ్, వీరబాబు, సాంబశివరావు, నరసింహారావు (చిన్ని), గుంటి కోటేశ్వరరావు,ప్రభాకర్.,యాది,.చుక్క కిషోర్, నరేష్, పిన్నింటి అప్పారావు, గులాబి తదితరులు పాల్గొన్నారు.

# కొమరయ్య, శివకుమారి, మొహమ్మద్ రఫీ సంతాప సభను జయప్రదం చేయండి.---- టి యు సి ఐ నేతలు.



అక్షర కలం / ఇల్లందు.

ఇల్లందు మున్సిపల్ కార్మికులు ఇటీవల మరణించిన కొమరయ్య, శివకుమారి, రఫీ సంతాపసభ, 28-2- 26 న సంజయ్ నగర్ లో జరుగుతుందని ఈ సంతమ సభలను జయప్రదం చేయాలని టి యు సి ఐ నేతలు షేక్ యాకూబ్ షావలి, పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఈ సభ కోసం ముద్రించిన కరపత్రాలను మున్సిపల్ కార్మికుల మస్టర్ అడ్డాల వద్ద శుక్రవారం ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శి, పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ చనిపోయిన కార్మికులు యూనియన్ బలోపేతం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ ఏర్పాటు కోసం యూనియన్ ఇచ్చిన పిలుపులో చాలా చురుకుగా పాల్గొని అందర్నీ కదిలించారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులు ముగ్గురు ఒకే రోజు చనిపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ కార్మికుల సంతాప సభ శనివారం ఉదయం 11 గంటలకు సంజయ్ నగర్ సమ్మక్క గద్దెల వద్ద జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వేముల గురునాథం, అంజద్ మొఖదం దుర్గా, రమణ అరుణ సురేష్ నాంచారి రమేష్ నాయని కృష్ణ వెంకన్న, కుమార్, మహేష్, సదా బాలాజీ భారతి సంధ్య పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని కలిసిన ఎదులాపురం 20, 21 వార్డుల కౌన్సిలర్లు



అక్షర కలం/ ఏదులాపురం:

ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఎదులాపురం మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ గూదె మల్లయ్య, 21వ వార్డు కౌన్సిలర్ కోటమర్తి సునీత కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మండల నాయకులు గోనె భుజంగ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని ఎంపీ నివాసానికి వెళ్లగా.. ఈ సందర్భంగా నూతన కౌన్సిలర్లను ఆయన అభినందించారు. ప్రజా పాలనలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేగర్ల రాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి . ఐటిడిఎ పిఓ బి.రాహుల్,




అక్షర కలం/భద్రాచలం

నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులుజీవితంలోస్థిరపడటానికి ఉన్నఊరిలోనేకాకుండా తప్పనిసరిగా బయటప్రపంచంలోఅడుగులువేయడానికిఐటీడీఏవైటిసిలో అరవైరోజులపాటు డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ మరియు డాటా ఎంట్రీ శిక్షణ పూర్తి చేసుకున్నగిరిజనయువతియువకులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవా లనిఐటీడీఏప్రాజెక్టు అధికారి బి.రాహుల్ యువతీ యువకులకు సూచించారుశుక్రవారం నాడుఐటీడీఏప్రాంగణంలోనివైటీసీలో డాటా ఎంట్రీ, డ్రోన్ సర్వీస్ఎలక్ట్రీషియన్ శిక్షణ పూర్తి చేసుకున్నగిరిజనయువతియువకులకు తన ఛాంబర్ లోశిక్షణసర్టిఫికెట్లు అందించారు ఈ సందర్భంగా యువతీ యువకులకు కొన్ని సూచనలు ఇస్తూ ప్రస్తుతం మారుతున్న కాలాన్ని బట్టి రైతులు కూడావివిధపద్ధతులలోవ్యవసాయం చేసుకుంటున్నారని అందుకు తగ్గట్టు డ్రోన్ శిక్షణతీసుకున్నయువతీయువకులు డ్రోన్ ద్వారా వ్యవసాయానికి కలిగే ప్రయోజనాల గురించి రైతులకు తెలియజేయాలని అన్నారు డ్రోన్ మరియు డాటా ఎంట్రీ శిక్షణ తీసుకున్న యువతీ యువకులకు ప్రభుత్వ రంగ సంస్థలైన ఆరాధ్య ప్రైవేట్ లిమిటెడ్ భువనగిరిఎడిలిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు రైట్ ఇన్ఫర్మేషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాదు వారు ఉచిత భోజన వసతితో పాటు నెలకు పదిహేను వేల రూపాయలవేతనముతోఉద్యోగ అవకాశాలుకల్పించినం దునపదిహేను మంది యువతీ యువకులు ఆ సంస్థలలోపనిచేయడాని కిముందుకు వచ్చినదుకు వారిని అభినందిస్తూ అందివచ్చినఅవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఎక్కువ శాతం వ్యవసాయానికి సంబంధించిన పంట పొలాలలోనే మీయొక్క పనులు ఉంటున్నందున రైతులతో మమేకమై వారికి నచ్చిన పద్ధతిలో విధులు నిర్వహిస్తే తప్పనిసరిగా మీ భవిష్యత్తును మీరు బాగు చేసుకున్న వారు అవుతారని అన్నారు. భవిష్యత్తులో గిరిజన యువతి యువకులు సొంతంగా చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకొని ఉపాధి అవకాశాలు పొందడానికి ఐ టి డి ఏ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏడిఎంహెచ్వో సైదులు, ఏవో సున్నం రాంబాబు, జేడీఎంహరికృష్ణ, డేటా ప్రో కంప్యూటర్ మేనేజర్ గోపీనాథ్, ఐటీ ట్రైనర్ సులోచన, సాఫ్టిక్ స్కిల్ ట్రైనర్ అరుణ, మొబలైజర్ రాహుల్, సమ్మయ్య, పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూల్చడమే నా...!

భూదాన్ అక్రమార్కుల నిగ్గు తేల్చాలి

కమ్యూనిస్టుల చరిత్ర యూట్యూబ్ వెబ్ పెయిడ్ బ్యాచ్ కి ఏం తెలుసు

వామపక్షాల పోరాట ఫలితంగా నే ఖమ్మం లో కాలనీ ల ఏర్పాటు!

నిర్వాసితులకు తక్షణ సహాయం కింద రూ లక్ష రూపాయలుప్రకటించాలి

ఇళ్లు కోల్పోయిన వారందరికీ న్యాయం చేయాలి

విలేకర్ల సమావేశంలో వామపక్షపార్టీల నేతలునున్నా నాగేశ్వరరావు,దండి సురేష్, ఆవునూరి మధు,గోకినేపల్లి వెంకటేశ్వర్లు




అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: ఇందిరమ్మ రాజ్యం అంటే కూలీ పనులు చేసుకుంటూ గూడు ఏర్పరుచుకున్న నిరుపేదల ఇళ్లను కూల్చి వారిని మెడ పట్టి గెంటి టివేయడమే ఇందిరమ్మ రాజ్యమా అని పలువురు వామపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు..ఇళ్ళ కూల్చి వేత సందర్భంగా ఎటువంటి నోటీసులు లేకుండా వారి సామాన్లు కూడా తీసుకోనివ్వకుండా 2వేల మంది పోలీసులను,వందలాది మంది అధికారులను ఏర్పాటు చేసి తెల్లవారు జామునుంచే కూల్చి వేయడం గాజ్రాయిల్ పై ఇజ్రాయిల్ చేసిన దమన కాండను గుర్తు చేసిందన్నారు.ఖమ్మం నగరంలోని సిపిఐ ఎం ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు .ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో గల భూదాన్ భూముల్లో గత 10 సంవత్సరాల క్రితం నుంచి నిరు పేదలు పట్టాలు పొంది 600మంది నివసిస్తు న్నారని తెలిపారు.వారి అందరి ఇళ్లు కూల్చి వేయడం వల్ల వారు రోడ్డున పడ్డారని,విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను కూడా రాయ లేదన్నారు.2014నుంచి బడా బాబుల భూములను క్రమ బద్ధీకరణ చేస్తున్న ప్రభుత్వం పేదల ఇళ్లను ఎందుకు క్రమ బద్ధీ కరించడం లేదని ధ్వజమెత్తారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఆక్రమణలు చోటు చేసుకున్నాయనే అక్కడ వున్న నిరుపేదల ఇళ్లను కూల్చివేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు.మొత్తం 62 ఎకరాలలోని 32 ఎకరాలలో ఇళ్ళ ను కూల్చి 250 కోట్ల ఆస్తిని స్వాదీనం చేసుకొన్నామని గొప్పలు చెప్పుకుంటున్న వారు మిగతా స్థలం ఏమైనదో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.నిరు పేదలు ఆక్రమణ దారులు కాదని,కూలీ పనులు చేసుకుని అప్పులు తెచ్చుకొని ఇళ్లు నిర్మించుకునే వారన్నారు.అటువంటి వారి ఇళ్లను కూల్చివేసి ప్రభుత్వ ఆస్తిని కాపాడమని అధికారులు చెప్పడం సిగ్గు చేటన్నారు.జిల్లా కలెక్టర్ ప్రజల అధికారా లేక రియల్ ఎస్టేట్ వ్యాపార అని ప్రశ్నించారు. ఆయన సంఘటన పై చెప్పిన వివరాల ను పరిశీలిస్తే ఆ భూమి నీ ప్రభుత్వం బడా బాబులకు కట్టబెట్టే యోచనలో ఉన్నట్లు అనుమానాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు.జిల్లా యంత్రాంగం నిస్పక్ష పాతంగా వ్యవహరించి నిర్వాసితులకు న్యాయం చేయాలని ,ప్రభుత్వ నిర్వాహకం వల్ల నిర్వాసితులు సర్వస్వం కోల్పోయి తినడానికి తిండి కూడా దొరకక అల్లాడుతున్నారని,వారికి తక్షణ సాయం గా లక్షరూపాయలు అందించాలని, ఇళ్లు కోల్పోయిన ప్రతీ ఒక్కరికీ అదే స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**కమ్యూనిస్టుల చరిత్ర పిల్లకాకులకు ఏం తెలుసు**

తెలంగాణ సాయుధ పోరాటం లాంటి,ముదిగొండ భూపోరాటం వంటి మహత్తర పోరాటాల ద్వారా పేదలకు ఇళ్లు, స్థలాలు,భూములు సాధించినటువంటి కమ్యూనిస్టు పార్టీల చరిత్ర యూ ట్యూబ్ వెబ్ పెయిడ్ బ్యాచ్ కు ఏం తెలుస్తుందని వామ పక్షనేతలు మండి పడ్డారు.వామ పక్షాల పోరాటాలు లేకుండా వాళ్ళు మరణించకుండా,దెబ్బలు తినకుండా,నిర్బందింప పడకుండా ఖమ్మం నగరంలో నీ పేదలు నివసించే రామనగుట్ట,దానవాయిగూడెం,ంామన్నపేట,అగ్రహారం,దంస లాపురం, వై ఎస్ ఆర్ కాలనీ వంటి కాలనీలు ఏ ర్పడ లేదని తెలిపారు.ఇందిరమ్మ పథకం కూడా తమ పోరాటాల వల్లనే వచ్చిందన్నారు.అటువంటి వామపక్ష పార్టీలపై యూట్యూబ్ వెబ్ ఛానల్ ఎల్లో జర్నలిస్టులు కొంత మంది కారుకూతలు తమ మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.చరిత్ర తెలియక పోతే తెలుసుకొని ప్రచారం చేయాలని,అంతేకాని ప్యాకేజీ లు తీసుకొని జర్నలిజం విలువలు దిగజార్చ వద్దన్నారు.లేనియెడల ప్రజలే తగిన గుణపాఠం జెబుతారన్నారు.


**ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా**

పేదప్రజల ఇళ్లు నిర్మించి ఇస్తాం..మాది ఇందిరమ్మ రాజ్యం అంటూ ప్రభాల్గాలు పలికే జిల్లా మంత్రులు సంఘటన పై ఎందుకు మౌనంగా ఉన్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రులు నిర్వాసితుల పక్షాన నిలిచి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అప్పటి వరకు వారు ఎన్ని అడ్డంకులు సృష్టించినా,ఎటువంటి చర్యలు తీసుకున్నా నిర్వాసితులకు తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ విలేకర్ల సమావేశంలో ఆయా పార్టీల రాష్ట్ర,జిల్లా,నగర నాయకులు వై.విక్రం,మేకల శ్రీనివాస్,ఆవుల అశోక్ ,పాముల మోహన్, రాజు,జి.మస్తాన్,శంకర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

## ఇందిరమ్మ ఇళ్లు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..




వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, టూ బిహెచ్కే గృహాలు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, గ్రామీణ త్రాగునీటి సరఫరాపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆయా శాఖల అధికారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించి మండల వారీగా సమీక్షించారు. జిల్లాలో వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి గ్రామంలో ముందస్తు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఏ మండలంలోనూ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదన్నారు. బోర్వెల్స్ ఫ్లషింగ్, మోటార్ల రిపేర్, పైపుల లీకేజీ రిపేర్లు తదితర పనులకు గ్రామపంచాయతీ నిధులు వినియోగించాలని సూచించారు. తాగునీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని,ఏవేని సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. నీటి సమస్యలు పునరావృతమవుతున్న గ్రామాలను ఎంపీడీవోలు స్వయంగా సందర్శించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని చెప్పారు.ఎన్ఆర్ఈజీఎస్ కింద మెటీరియల్ కంపోనెంట్కు అనుగుణంగా గ్రామపంచాయతీల్లో లేబర్ వినియోగం పెరగాలని, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్ సక్రమంగా అమలు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. చేపట్టిన పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్నారు. మంజూరైన అంగన్వాడి భవనాలను పాఠశాల ప్రాంగణంలో ఉండేలా మార్కింగ్ చేసి గ్రౌండింగ్ చేయాలని తెలిపారు.స్కూల్ టాయిలెట్లు, అంగన్వాడి, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాల కాంపౌండ్ వాల్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరులు అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న ఇళ్ల గ్రౌండింగ్, నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అవసరమైతే ఎస్హెచ్జీ గ్రూపుల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని, చెల్లింపుల సమస్యలు ఉంటే వివరాలు సమర్పించాలని సూచించారు. టూ బిహెచ్కే గృహాల కోసం ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎల్-2 బెనిఫిషియరీల జాబితాను సేకరించి సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జానకి రెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, హౌసింగ్ పీడీ చలపతిరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రఘువీర్, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు, హౌసింగ్ ఏఈలు, ఎంపీఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో జాతీయ సేవా పథకం (మీరా) మరియు మేరా యువ భారత్, సంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ మరియు జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు. యువతను దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం, సామాజిక సమస్యలపై యువతరంలో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు. ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు




పూర్తయిన సందర్భంగా “భారత ప్రజాస్వామ్యంపై ఎమర్జెన్సీ ప్రభావం” అనే అంశంపై యువత తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ, మానవ హక్కుల ప్రాముఖ్యతను వారు విశదీకరించారు.సంగారెడ్డి జిల్లాలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం తొలిసారిగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్లో విజేతలైన ఐదుగురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని, అక్కడ విజయం సాధించిన వారు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్లో పాల్గొనే అవకాశం పొందుతారని వివరించారు.జిల్లా వ్యాప్తంగా 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతలో 400 మందికి పైగా నమోదు చేసుకోగా, అందులోంచి ఎంపికైన 62 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి జడ్జీలుగా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అఖిలేష్ రెడ్డి, లా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ శ్రీలత, యువజన అధికారి శశాంక్, కళాశాల ప్రొఫెసర్ పి. సుజాత వ్యవహరించారు.కార్యక్రమంలో మై భారత్ సంగారెడ్డి అధికారి కిరణ్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు మరియు యువత పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27:

జిల్లాలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జాదవ్ ప్రకాష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య లతో కలిసి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈలు, డిఈఈ, ఎఈఈ లతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. డిఎంఎఫ్ టి క్రింద చేపట్టిన మూత్రశాలలు, ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాలు, అంగన్వాడి కేంద్ర భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనులు పూర్తి అయిన వాటికి సంబంధించిన బిల్లులను సమర్పించాలని, ప్రధానమంత్రి జన్ మన్ క్రింద చేపట్టిన 5 అంగన్వాడీ కేంద్ర భవనాల నిర్మాణ పనులను పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం

# సర్పంచ్ లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27:**



గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం కోసం సర్పంచ్ లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల లో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో సర్పంచ్ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, డివిజనల్ పంచాయతీ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, గ్రామాలలో సర్పంచుల విధులు,



అధికారాలపై సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ వారు రూపొందించిన కరదీపికలోని అన్ని అంశాలపై సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో త్రాగునీరు, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి ఇంటికి త్రాగునీరు అందాలని, ప్రతిరోజు ఇంటింటి నుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని తెలిపారు. ఉపయోగకరమైన చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ల ద్వారా సేంద్రియ ఎరువుల తయారీకి వినియోగించాలని తెలిపారు. గ్రామాలలో వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. గ్రామాలకు మంజూరైన నిధులను నిబంధనల ప్రకారం ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని తెలిపారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అందిస్తున్న ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి పనుల అమలులో ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా ఉన్నట్లయితే విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, వేసవిలో నిర్వహించే సమ్మర్ క్యాంప్ లకు సైతం విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరవుతున్నారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంగన్వాడి కేంద్రం పరిధిలోని పిల్లలు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామాలలో ఇంటి పన్నులు ఎలాంటి బకాయి లేకుండా పూర్తిగా వసూలు చేయాలని, గ్రామాలకు మంజూరయ్యే నిధులను నిబంధనలకు లోబడి ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని తెలిపారు. వీధి కుక్కల అంశంలో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్పంచ్ లు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా లక్ష్యసాధనకు సహకరించండి

ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

గుర్తింపు సంఘం ఏఐటీయుసీతో 15వ స్ట్రక్చరల్ సమావేశం

**మందమర్రి, ఫిబ్రవరి 27 అక్షర కలం ప్రతినిధి:**



సింగరేణి యాజమాన్యం ఏరియాకు నిర్దేశించిన వార్షిక లక్ష్య సాధనకు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధనకు సహకరించారో, అదేవిధంగా ఇక ముందు సైతం సహకరించాలని యూనియన్ నాయకులను ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ కోరారు. ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన కార్మికుల పలు సమస్యలపై గుర్తింపు కార్మిక సంఘమైనా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తో 15వ ఏరియా స్థాయి స్ట్రక్చరల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి అభివృద్ధిలో, ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి సైతం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా గడిచిన స్ట్రక్చరల్ సమావేశాలలో జరిగిన పనుల పురోగతిని చర్చించారు. గుర్తింపు సంఘ నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిఎం స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, స్ట్రక్చరల్ కమిటీ సభ్యుడు సివి రమణ, ఏరియా ఎస్ఓటు జిఎం జిఎల్ ప్రసాద్, డిజిఎం పర్సనల్ అశోక్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జా, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, ఏరియా స్టోర్స్ డిజిఎం ఈ అండ్ ఎం ఎం సురేష్, వర్క్ షాప్ డిజిఎం ఈ అండ్ ఎం దూప్ సింగ్, సివిల్ ఎస్ఈ శ్రీధర్, ఏరియా క్వాలిటీ మేనేజర్ ప్రదీప్, డివైపిఎం సందీప్, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యపై వెంటనే స్పందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 27:**

సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూరు మండలంలోని రంగనాయకసాగర్ కాలువ నుండి ఎల్లమ్మ జాలు మీదుగా దేవతల ఒర్రె ద్వారా మేడిపల్లి మంగనోని కుంటకు సాగునీటి కోసం తీసిన కాలువ పనులు మధ్యలో ఆగిపోగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై రైతులు వంగ రాజేశ్వర్ రెడ్డి ని కలిసి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి అదే రోజు రాత్రి 9 గంటల సమయంలో స్వయంగా కాలువ ప్రాంతాన్ని పరిశీలించారు. కాలువ ద్వారా నీటి ప్రవాహం ఎలా జరుగుతోందో పరిశీలించి, రైతుల సమస్యను అర్థం చేసుకున్నారు. తన వంతు సహాయంగా రైతులకు 10,000 రూపాయల ఆర్థిక సహాయం ను పంపారు. సాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రైతులందరూ వంగ రాజేశ్వర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాలువ మరమ్మత్తులకు సహకరించిన రైతులకు వంగ రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు పిట్టల భీమయ్య, ఊపిరెడ్డి రాజిరెడ్డి, కాశ బోయిన దేవయ్య, బోనాల బాలయ్య, నూనె పోచయ్య, గుమ్మం తిరుపతి, తదుపరి నాయకులు రోహిత్ రెడ్డి, అల్లెపు సందీప్, పడిగే లింగం పాల్గొని వంగ రాజేశ్వర్ రెడ్డి అన్న పంపిన ఆర్థిక సాయం మేడిపల్లి రైతులకు అందజేయడం జరిగింది.



# పరీక్షల దృష్ట్యా చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలి : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**





పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో, విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం జిల్లాలోని కంది మండలం,కాశీపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (మైనార్టీ )ను,అంగన్‌వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. మొదట పాఠశాలలో తరగతి గదులు, వాష్‌రూములు, ఆవరణ పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్, మధ్యాహ్న భోజన నాణ్యత ను పరిశీలించారు.మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని స్పష్టంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్ ప్రావీణ్య, పరీక్షలు దగ్గర పడుతున్నందున సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయా, సిలబస్ పూర్తి అయ్యిందా అనే అంశాలపై విద్యార్థుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని కృషితో ముందుకు సాగితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని ప్రోత్సహించారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతి రోజు శుభ్రత తప్పనిసరిగా ఉండాల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి మౌలిక వసతులు, పిల్లలకు అందిస్తున్న ఆహారం, మెనూ అమలు పరిస్థితులను పరిశీలించారు. చిన్నారులకు పంపిణీ చేసే పోషకాహారం అందరికీ చేరాయా? అనే వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. తరువాత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు . గ్రామంలో మంజూరైన ఇండ్ల సంఖ్య, నిర్మాణ దశలు, లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ పరిస్థితులపై ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈలతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ఫోటో కాప్చరింగ్ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27:**





ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలికలు) లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, సరైన వెలుతురు, మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని, పరీక్ష సమయంలో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టిజిఎస్ ఆర్టిసి అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక అధికారి సరితతో కలిసి అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వంటశాలను సందర్శించి నిత్యవసర సామాగ్రి నిల్వలు, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

పంటలు పండించి మహిళా రైతు లు ఆదర్శం గా నిలుస్తున్నారు

అభివృద్ధి లో ఆదర్శం వెంకటాపూర్ గ్రామం

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 27:**



వెంకటాపూర్ గ్రామం మొదటి నుంచి కూడా చాలా మంచి గ్రామం ఇక్కడ అందరు రైతులు మహిళలు చాలా అద్భుతంగా రైతు సోదరులు మహిళా రైతులు అందరు కూడా ఎంతో కష్టపడి బ్రహ్మాండమైన పంటలు పండిస్తూ ఆదర్శంగా మండలంగా సిద్దిపేట నియోజకవర్గానికే మా వెంకటాపూర్ గ్రామం ఎంతో ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. వెంకటాపూర్ గ్రామం నుంచి హైదరాబాద్ కు లారీలలో కూరగాయలు పంపిస్తూ ఉంటారని సంతోషం వ్యక్తం చేశారు.సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయ ప్రథమ వార్షికోత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు. ఈ మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంత మంచి దేవాలయాన్ని నిర్మించడం చాలా సంతోషంగా ఉందని, అయితే ఆ రోజుల్లో ఈ దేవాలయానికి తాను కూడా ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని చెప్పారు. ఆనాడు ఆర్థిక సహాయం అందించారని నేడు మా అక్క చెల్లెలు ఆంజనేయస్వామికి కిరీటాన్ని చేయించాలని తనను అడగడం జరిగిందని అన్నారు. అక్క చెల్లెళ్ల కోరిక మేరకు వచ్చే ద్వితీయ వార్షికోత్సవం వరకు ఆంజనేయస్వామికి కిరీటాన్ని చేయించి ఇస్తానని హామీ ఇచ్చారు. వెంకటాపూర్ గ్రామం లాగే మంచి పంటలు పండించి ఆర్థికంగా ఎదుగాలని ఏ ఊరికి వెళ్లిన చెబుతుంటానని గుర్తు చేశారు. స్వామి దయతో ఇంకా రైతులు మంచిగా ఉండాలని ప్రజలు బాగుండాలని పిల్లలకు మంచి చదువు రావాలని ఆ ఆంజనేయ స్వామి వారిని వేడుకోవడం జరిగిందని అన్నారు. గతంలో వెంకటాపూర్ లో కొన్ని భూములు మురంబాద్ పేరు మీద ఉండేవి అని, గత బీఆర్ఎస్ పాలనలో రైతుబంధు ప్రారంభ దశలో సుమారు 500 ఎకరాలకు రైతు బంధు పడలేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిందని గుర్తు చేశారు. మురంబాద్ అనే గ్రామం పేరు ఎక్కడా కూడా ఆన్ లైన్ కాలేదని, రైతులకు పాస్ బుక్కులు కూడా లేకపోవడంతో రైతు బంధుకు ఆటంకం ఏర్పడిందని తెలిపారు. ఆ సమయంలో తాను ఒక ఏడాది కష్టపడి ఆ భూములన్నీ ఆన్లైన్ చేయించి రైతులకు రైతు బంధు అందేలా కృషి చేశానని చెప్పారు. ఇటి కార్యక్రమంలో నంగునూరు మండలం బిఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు ప్రజల పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తాం

## సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 27:**



10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకి రెవెన్యూ వ్యవస్థ గుర్తు రాలేదా అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెవెన్యూ వ్యవస్థ ఉన్నట్లు గుర్తించారా అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు.సిద్దిపేటలో ఏర్పాటుచేసిన సమావేశంలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ 10 సంవత్సరాల బీఆర్ఎస్ హయాంలో రెవెన్యూ ఆఫీసులలో తనిఖీలు ఆకస్మికంగా ఎందుకు చేపట్టలేదు అని అన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పెడితేనే ధరణి అక్రమం బయటపడింది అని ధరణి పేరుతో 10 సంవత్సరాలు మీ ప్రభుత్వం లో చెప్పలేనని అక్రమాలు జరిగాయి అని అన్నారు.10 సంవత్సరాలలో రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టిందే కాకుండా విలువైన భూములను అమ్ముకున్నది మీరు వాస్తవం కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి అక్రమాలను సరిచేసి భూభారతిగా అమలు చేస్తున్నాం అని అన్నారు. భూ భారతి పథకం అమలు కావడంతో రైతులు ప్రజలు తమ భూములకు రక్షణ దొరికింది అని సంతోషం ఆనందం లో ఉన్నారు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంటే బీఆర్ఎస్ నాయకులకు మింగుడు పడటం లేదు అని అన్నారు. రాజకీయంగా లబ్ధి పొందడానికి బీఆర్ఎస్ పార్టీ ఉనికి కాపాడుకునేందుకు ప్రతిరోజు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై లేనిపోని విమర్శలు చేస్తున్నారు.సాదా బైనామా దరఖాస్తులు మీ ప్రభుత్వ హయాంలోనే పెండింగ్లో ఉన్నాయి అని పైగా తమ ప్రభుత్వం లోనే పెండింగ్లో పెట్టినట్టు అబద్ధాలు మాట్లాడటం బీఆర్ఎస్ నాయకులకే చెల్లుతుంది.అని అన్నారు.భూముల కబ్జాపై మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు సిద్దిపేటలో 1340 1668 సర్వే నంబర్లలో బీఆర్ఎస్ నాయకులు కొండం సంపత్ రెడ్డి రాజనర్సులు కబ్జా చేయాలేదా అని ప్రశ్నించారు.సిద్దిపేటలో కబ్జా అయిన భూములపై దమ్ముంటే విచారణకు హరీష్ రావు ఆదేశించి ఆయన నిజాయితీని నిరూపించుకోవాలి అని అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో త్వరలోనే ఏర్పాటు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాదారి మధు, గయాజుద్దీన్,హర్ష హుస్సేన్, విజయ, డానియల్,నజ్జు బాబా, రాజు రెడ్డి,సంతోష్ గౌడ్,ఇంద్ర తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాటిపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటిపల్లి లో ఘనంగా స్వయం పరిపాలన మరియు వీడ్కోలు సమావేశ కార్యక్రమంలో భాగంగా పిల్లలందరూ ఎంతో ఉత్సాహంగా ఉపాధ్యాయులుగా విచ్చేసి పాఠాలు బోధించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఎంఈఓ గా ప్రధానోపాధ్యాయులుగా ఉపాధ్యాయులుగా చేయడం మరువలేని అనుభూతిని తెలపడం జరిగింది .కార్యక్రమంలో మండల విద్యాధికారి భీమ్ సింగ్ మాట్లాడుతూ పదవ తరగతిలో అందరూ ఉత్తమ ఫలితాలను సాధించాలంటే క్రమశిక్షణతో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చక్కని ప్రణాళికలను రూపొందించుకొని ఉపాధ్యాయులు చెప్పినటువంటి విషయాలను నెమరు వేసుకొని పరీక్షలకు సంసిద్ధులై పాఠశాల పేరును మరియు జిల్లాలో మునిపల్లి మండలం పేరును నిలపాలని కొనియాడారు ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోదావరి నది పుష్కర ఘాట్ ల ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలి

**పుష్కర ఘాట్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**మంగపేట, ఫిబ్రవరి 27 ( అక్షర కలం ):**

గోదావరి నది పుష్కర ఘాట్ ల ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంగపేట మండలంలోని చుంచుపల్లి , మల్లూరు, పొదుమూరు గోదావరి తీర ప్రాంతాలను, గత పుష్కరాల సమయంలో ( 2015 ) పొదుమూరు వద్ద నిర్మించిన పుష్కర ఘాట్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2027 జూలైలో నిర్వహించనున్న గోదావరి నది పుష్కరాల సందర్భంగా ములుగు జిల్లాలోని ఏర్పాటు చేస్తున్న పుష్కర ఘాట్ల నిర్మాణాలు, మరమ్మత్తు పనులు, భక్తుల కోసం ఏర్పాటు చేయవలసిన సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్ర ప్రతిపాదనలను సిద్ధం చేసి వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నదీ తీర ప్రాంతంలో పుష్కరాల సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, ముఖ్యంగా ప్రతి ఘాట్ వద్ద భక్తులకు త్రాగునీరు, లైటింగ్, మరుగుదొడ్లు, రవాణా మార్గం, పార్కింగ్ స్థలాలు, ప్రత్యేక వైద్య శిబిరాలు ఇతర సౌకర్యాలు కల్పించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ చీమలపాటి మహేందర్ జి, తహసిల్దార్ తోట రవీందర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

**విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**అక్షర కలం నిర్మల్**



పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకాంక్షించారు. శుక్రవారం లక్ష్మణచందా మండలంలోని వద్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. గణితం, ఇంగ్లీషు తదితర ముఖ్య విషయాలకు సంబంధించి పలు ప్రశ్నలు అడిగి, వారి సమాధానాలను పరిశీ లించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా, ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత శ్రేణి మార్కులు సాధించాలని సూచించారు.అనంతరం పాఠశాలలో ఉన్న వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి భోజన్న, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బర్మజీగూడలో నీటి కష్టానికి పరిష్కారం చూపిన కౌన్సిలర్

**మేడ్చల్ ఫిబ్రవరి 27(అక్షరకలం):**

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు బర్మాజిగూడలో గ్రామ ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకొని వార్డు కౌన్సిలర్ వేణు గోపాల్ గౌడ్ తన సొంత నిధులతో బోర్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తానని వేణు గోపాల్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ దుడ్డు సంజీవ రావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాది రెడ్డి, అంజి రెడ్డి,శ్రీధర్,బట్టు మధు, సత్యనారాయణ,భిక్షపతి,మహేష్, శంకర్,దేవేందర్,వీరేష్,వెంకటేష్, సహదేవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్

**మేడ్చల్, ఫిబ్రవరి 27,(అక్షరకలం)**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని ఉద్దెమర్రి 21వార్డులో గల అంగన్వాడీ 2 కేంద్రాన్ని శుక్రవారం మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కేంద్రానికి చేరుకున్న ఆయన, అక్కడ అందుతున్న సేవలపై క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతను స్వయంగా పరిశీలించడమే కాకుండా, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న





సదుపాయాలపై రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అంగన్వాడీలు పనిచేయాలని, ఇందులో ఏమాత్రం అలసత్వం వహించినా సహించేది లేదని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి తెలిపారు.

**రికార్డుల తనిఖీ.. చిన్నారులతో ముఖాముఖి**

ఉద్దెమర్రి అంగన్వాడీ కేంద్రం–2 లో నిర్వహిస్తున్న స్టాక్ రిజిస్టర్లు, హాజరు పట్టికలను చైర్మన్ నిశితంగా పరిశీలించారు. అనంతరం చిన్నారులతో కాసేపు ముచ్చటించి, వారికి పెడుతున్న భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయా, టీచర్లకు సూచించారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం ప్రతి లబ్ధిదారునికి సక్రమంగా అందేలా చూడాలని ఆదేశించారు.

**మౌలిక సదుపాయాల మెరుగుదలపై ఆదేశాలు**

కేంద్రంలోని తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల శుభ్రత, వంటగది నిర్వహణను చైర్మన్ బొమ్మలపల్లి తనిఖీ చేశారు. గర్భిణీలు, బాలింతలు సరైన సమయానికి పోషకాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

**నిరంతర పర్యవేక్షణ ఉంటుంది:**

మహిళలు, చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామ స్థాయిలో అంగన్వాడీలు ఇందుకు కీలక వారధులని చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా పలు అంగన్వాడీ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రం సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు రాజీగళ్ల లతా భూపాల్,పెద్దిరెడ్డి శ్రీలతా వెంకట్ రెడ్డి, దోసకాయల లతా వెంకటేష్, పులి ప్రభాకర్, గోవర్ధన్ రెడ్డి,మల్లేష్, మాజీ సర్పంచ్ పట్ట బాల్ నర్సింహా, నేమూరి విష్ణు గౌడ్, పశుపర్తి శ్రవణ్ కుమార్,ఏటావలి లక్ష్మణ్, నాగేష్ స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించిన ఇండ్లవారి సర్వే.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అర్హులైన పేదవారికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది**

**తొలగించబడిన ఇండ్లకు సంబంధించిన వారు సర్వే కు సహకరించాలి**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఈ నెల 24న ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ భూదాన్ భూముల ఆక్రమణలో తొలగించబడిన ఇండ్లకు సంబంధించి, వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వేను వెంటనే చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తొలగించబడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టుటకు జిల్లాలోని 14 మంది తహశీల్దార్లకు ఆదేశాలు జారీచేసినట్టు కలెక్టర్ అన్నారు. ఇట్టి సర్వే అత్యంత త్వరితగతిన పూర్తిచేయుటకు తహశీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు. సామాజిక, ఆర్థిక సర్వే పూర్తయిన తర్వాత అర్హులైన వారికి ప్రభుత్వాదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు. తొలగింపబడిన ఇండ్లకు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సర్వేకు సహకరించాలని కలెక్టం పేర్కొన్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల నివారణ :పోలీస్ కమిషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ముందస్తు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా పోలీసుశాఖ రూపొందించిన 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రియదర్శని ఇంజనీరింగ్ కాలేజ్ లో విద్యార్థులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదల్లో గాయపడిన వారు కుటుంబ పోషణకు పడుతున్న ఇబ్బందులు,అనుభవాలను బాధితులు పంచుకున్నారు. విద్యార్థులు ఆటో డ్రైవర్లు ఆటో యూనియన్లు, లారీ యూనియన్లు,కళాశాల అధ్యాపకులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను



తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సురక్షితంగా గమ్యానికి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.



# కన్నుల పండువగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ...

**ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**



**అక్షర/ కలం పినపాక**

బూర్గంపాడు మండలం లో గంగా పార్వతి సమేత అగస్తేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజస్తంభ ప్రతిష్ట, బలిపీఠ ప్రతిష్ట, లక్ష్మీ గణపతి, బాల త్రిపుర సుందరీ దేవతల విగ్రహ ప్రతిష్టన మహోత్సవ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు అత్యంత వైభవంగా నిర్వహించారు.కన్నుల పండువగా జరిగినటువంటి ధ్వజస్తంభ, విగ్రహాల ప్రతిష్టాపాన చూడడానికి మండల పరిసర ప్రాంతాల నుండి వందలాదిగా భక్తజనులు విచ్చేసి అమ్మవారులను దర్శించుకుని ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు.కార్యక్రమానికి ముఖ్య అతిది; గా హాజరైన స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ఆలయ నిర్వాహకులు భాజాబజంత్రీలతో,ధ్వజస్తంభ అర్చకులు, పూజారులు ప్రత్యేకంగా మంత్రాలు చదువుతూ ధ్వజస్తంభ ప్రతిష్టాపన వరకు తోడుకొని వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజస్థంభ, అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్టాపనతో ఆ ప్రాంతమంతా దైవభక్తితో పాటలు, మంత్రోచ్ఛాలతో మారు మ్రోగింది.

# ప్రమాదాలు తెచ్చుకోకండి..ప్రాణాలు పోగొట్టుకోకండి... డి ఎస్ పి వంగా రవీందర్ రెడ్డి...

**అక్షర/కలం పినపాక.**



మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబ సభ్యులను నట్టేట ముంచి రోడ్డు మీద వేయకండి అని మణుగూరు డీ ఎస్ పి వంగా రవీందర్ రెడ్డి డ్రైవర్ల ను ఉద్దేశించి అన్నారు.శుక్రవారం అంబేద్కర్ సెంటర్లోని డీ వి రాయల్ గార్డెన్ లో జరిగిన ఏరైవ్ ఎలైవ్ ఆటో,లారీ ,ఇతర డ్రైవర్ల ఉచిత కంటి పరీక్ష శిబిరం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.ఆటో లారీ డ్రైవర్లు తమ ఆరోగ్యల పట్ల శ్రద్ధ వహించాలి,అలాగే బిపి షుగర్ తో పాటు కళ్ళను కూడా పరీక్షించు కోవాలి అని తెలిపారు.అలాగే రోడ్డు మీద ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి వాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని అన్నారు.అదే విధంగా కార్లు నడిపే డ్రైవర్లు కూడా తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి ,మద్యం తాగి వాహనాలు నడపరాదని కోరారు.ప్రమాదాలు కొని తెచ్చుకొని ప్రాణాలు పోగొట్టు కోకండి.మిమల్ని నమ్ముకున్న కుటుంబాలను దిక్కులేని వారిగా మార్చ వద్దని విజ్ఞప్తి చేశారు.రోడ్డు మీద వాహనాలు నడిపే ప్రతి వాహన దారులు ముక్యంగా కంటి చూపు పరీక్షలు చేయించు కోవాలి,అదే విధంగా మద్యం తాగి వాహనాలు నడప రాదని ఈ సందర్భంగా డ్రైవర్లకు పిలుపుని చ్చారు.అనంతరం నేత్ర వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ప్రథమంగా డీ ఎస్ పి రవీందర్ రెడ్డి నేత్ర వైద్యునిచే కంటి పరీక్షలు చేయించు కున్నారు.శిబిరం లో పోలీసు అధికారు లు,లయన్స్ క్లబ్ సభ్యులు,డ్రైవర్లు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.కార్యక్రమంలో నేత్రవైద్య సహాయకులు గంజి.సంజీవ రావు,సిఐ పాటి నాగబాబు,ఎస్ఐ లు,లయన్స్ క్లబ్ సభ్యులు గాజుల రమేష్ కుమార్,చంద్ర మౌళి,పోలీసు సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జయంతి ముగింపు వేడుకలను జయప్రదం చేయండి.

**అక్షర కలం / ఇల్లందు.**

ప్రపంచ ఆధ్యాత్మిక గురువు బుద్ధుని తర్వాత బుద్ధుడు లాంటి శ్రీ సత్సంతు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ముగింపు వేడుకలను ఇల్లందు జెకె హైస్కూల్ గ్రౌండ్లో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నామని ఈ ముగింపు సభ వేడుకలలో బంజారా సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రపంచ ఆధ్యాత్మిక గురువు సద్గురు సేవాలాల్ మహారాజ్ పుట్టినరోజు వేడుకలను అత్యంత ఘనంగా జరపనున్నామని వారు తెలియజేశారు. ఈ వేడుకలకు మహబూబాబాద్ ఎంపీ తదితర ప్రముఖులు హాజరు కాలు ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ కృషి చేయాలని కోరారు.



# మహబూబ్‌నగర్లో రోడ్డు భద్రత గళమెత్తిన విద్యార్థులు

## "అర్రైవ్ అలైవ్" కార్యక్రమంతో యువతలో చైతన్యం

### హెల్మెట్ - ట్రాఫిక్ నియమాలే ప్రాణ రక్షకాలు

### ఒక నిర్లక్ష్యం... రెండు కుటుంబాల విషాదం

### జీవితాన్ని కాపాడే జాగ్రత్తలు పాటించండి: ఎస్పీ డి. జానకి

**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 27. అక్షర కలం :**






మహబూబ్‌నగర్ పట్టణంలో విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం నింపేందుకు పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. "అర్రైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏం.వి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సుకు జిల్లా ఎస్పీ డి. జానకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి కర్తవ్యమని స్పష్టం చేశారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం, ముగ్గురు ప్రయాణించడం, అతివేగం, నిర్లక్ష్యంగా నడపడం వంటి ప్రమాదకర అలవాట్ల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.ఇటీవల జిల్లాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల దృశ్యాలను ప్రదర్శిస్తూ, వాటి వెనుక ఉన్న నిర్లక్ష్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఒక ప్రమాదం కేవలం ఒక్కరినే కాదు, రెండు కుటుంబాలను శాశ్వత విషాదంలోకి నెట్టేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.యువతలో వాహనం నడపడం ఉత్సాహంగా అనిపించినా, సరైన అవగాహన లేకుండా రోడ్డు మీదకు రావడం ప్రాణాలకు ముప్పు తెస్తుందని హెచ్చరించారు. "మన ప్రాణం ఎంత విలువైనదో, ఎదుటివారి ప్రాణం కూడా అంతే విలువైనది" అని విద్యార్థులకు గుర్తు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని, ప్రతి యువకుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. పద్మావతి, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మహబూబ్‌నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం

## గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం

**మంగపేట, ఫిబ్రవరి 27 ( అక్షర కలం ) :**



ములుగు జిల్లా మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేంకటేశ్వరుని కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక వేదం అధ్యయన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం శ్రీనివాసాచార్యులు , అర్చకులు ప్రతాపురం వంశీకుమారాచార్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సుప్రభాతసేవ, విష్వక్షేణ పూజ, పుణ్యాహవాచనం, పంచ కళశాల స్థాపన, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతి, అలివేలు మంగ అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని అమ్మవార్లను నూతన పట్టు వస్త్రాలతో అలంకరించారు. అనంతరం



పద్మావతి, అలివేలుమంగ అమ్మవార్లతో వెంకటేశ్వర స్వామికి శాస్త్రోక్తంగా పాణిగ్రహణం ( జీలకర్ర బెల్లం) కార్యక్రమం, మాంగల్య ధారణ, ముత్యాలతో తలంబ్రాల కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి కళ్యాణానికి కమలాపురం, మంగపేట, బోరు నర్సాపురం తదితర గ్రామాలలోని భక్తులతో పాటు గతంలో బిల్ట్ కంపెనీలో పని చేసి ప్రస్తుతం ఇతర ప్రాంతాలలో ఉన్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయంలో భక్తులు ఆలపించిన భక్తి గీతాలు, మహిళా భక్తులు ప్రదర్శించిన కోలాట నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కల్యాణ మహోత్సవం తిలకించడానికి ఆలయానికి విచ్చేసిన భక్తులు భక్తి పారవశ్యంతో చేసిన శ్రీనివాసుని నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగిపోయింది. కళ్యాణ కార్యక్రమం అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తజనం పోటెత్తారు. కళ్యాణ మహోత్సవానికి , అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు కళ్యాణ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేశారు. వెంకటేశ్వరస్వామి కల్యాణం సందర్భంగా ఏటూరునాగారం సి ఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్.సూరి, తహసీల్దార్ తోట రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర రావు తదితరులు ఆలయానికి విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లూరి పద్మారావు, సిద్దంశెట్టి లక్ష్మణరావు , చింత పున్నారావు, పచ్చా శేషగిరిరావు, కోరుకోప్పుల శంకర్, చింతా సతీష్ ( ఎస్ఎస్ మొబైల్స్ ), తలారి రాంబాబు ( టి.వి రాంబాబు ), గంగుల శ్రీను ఆళ్ళ సుధాకర్, సిద్దాబత్తుల జగదీశ్వర రావు, సుంకర రఘు ( లారీ రఘు ), నందిగాం కృష్ణ , కృష్ణా రెడ్డి, మన్నెం జక్రయ్య, బత్తుల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ బియ్యాలా జనార్దన్ రావుకి ఆదివాసీల ఘన నివాళి

**మహబూబాబాద్ /కొత్తగూడ అక్షర కలం:**

ఆదివాసీల ఆత్మ బంధువు ప్రొఫెసర్ బియ్యాలా జనార్దన్ రావు 24 వ వర్ధంతిని మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, ఆదివాసీ సంఘ నాయకులు ఆదివాసి ఉద్యోగ సంఘాలు, ప్రజా ప్రతినిధులు స్థానిక సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్ రావు 1983లో కాకతీయ యూనివర్సిటీలో చదువు పూర్తి చేసి గిరిజన భూముల పరాయికరణ అనే అంశంపై పరిశోధన చేసి 1985 లో పి హెచ్.డి పట్టా పొందిన తొలి గిరిజన వ్యక్తి అని అన్నారు.1993-1995 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివాసి ఉద్యమాలు 1/70 చట్టం ఏజెన్సీ ప్రాంత సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టి ఆదివాసులకు స్వయంపాలనపై అనేక వ్యాసాలు రాశారన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణపై వివక్ష అణిచివేత గురించి అనేక రచనలు చేశాడని వారు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తో కలిసి అమెరికాలో జరిగిన తానా సభలో పాల్గొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవశ్యతపై ప్రసంగించాడని తన జీవితం మొత్తం ఆదివాసుల కోసం వారి సంక్షేమం కోసం పనిచేసి ఆదివాసుల ఆత్మబంధువుగా వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని అన్నారు. ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్ రావు ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్క యాదగిరి,సిద్దబోయిన





సంజీవ్ రావు, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు,పూనేం సందీప్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ,మల్లేల సారయ్య ప్రధాన కార్యదర్శి, తుడుం దెబ్బ నాయకులు ఇర్ప రవి కల్తీ వీరాస్వామి (బొట్టు),ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు గుమ్మడి లక్ష్మీ నారాయణ, డా.వాసం వీరాస్వామి, కల్తీ ఎల్లయ్య, పెనక ప్రభాకర్,బంగారి ఆదిలక్ష్మి,ప్రజా ప్రతి నిధులు వజ్జ సారయ్య, ఇర్ప రాజేశ్వర్ రావు, గుమ్మడి సమ్మయ్య,సుంకర బోయిన మొగిలి, రూప్ సింగ్,కంగాల నాగేశ్వర్ రావు, సొలం వెంకన్న రంజిత్ ప్రశాంత్ రెడ్డి,నెహ్రు, అశోక్,సుమన్,తదితరులు పాల్గొని నివాళిలు అర్పించారు.

# పాలమూరు విశ్వవిద్యాలయంలో ప్రజావాణి పిర్యాదుల నోడల్ ఆఫీసర్గా డాక్టర్ ఎస్. రవికుమార్ నియామకం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 27. అక్షర కలం :**

విశ్వవిద్యాలయ పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థకు మరింత బలం చేకూర్చే దిశగా పాలమూరు విశ్వవిద్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగాధిపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రవికుమార్‌ను ప్రజావాణి పిర్యాదుల నోడల్ ఆఫీసర్గా నియమిస్తూ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. రమేష్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఎదుర్కొనే సమస్యలు, పరిపాలనాపరమైన వినతులు, ఫిర్యాదులను సమగ్రంగా స్వీకరించి, సంబంధిత విభాగాలకు వెంటనే పంపించి, నిర్దిష్ట గడువులో పరిష్కారం చూపే బాధ్యతలను నోడల్ ఆఫీసర్ నిర్వర్తించనున్నారు. ప్రజావాణి వ్యవస్థను మరింత చురుకుగా, స్పందనాత్మకంగా మార్చడం ఈ నియామక లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. డాక్టర్ రవికుమార్ గతంలో కూడా అకడమిక్ మరియు పరిపాలనా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన అనుభవం కలిగినవారని, ఆయన నాయకత్వంలో ప్రజావాణి వ్యవస్థ మరింత సక్రమంగా అమలవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక మానిటరింగ్ విధానం అమలు చేయనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా డాక్టర్ శేకుంటి రవికుమార్‌ను పలువురు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పుష్పగుచ్ఛాలు, పూలమొక్కలు అందజేసి అభినందించారు. నూతన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి, విశ్వవిద్యాలయ పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని రవికుమార్ తెలిపారు. విద్యా ప్రమాణాలతో పాటు పరిపాలనా వ్యవస్థలోనూ విశ్వాసం పెంపొందించడం పాలమూరు విశ్వవిద్యాలయ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు.

# గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యులే కీలకం

## గండీడ్ రైతు వేదికలో శిక్షణా కార్యక్రమం -- ధృవపత్రాల ప్రదానం

**గండీడ్. ఫిబ్రవరి 27. అక్షర కలం ;**

గండీడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వార్డు సభ్యుల సామర్థ్య వృద్ధికి ఉద్దేశించిన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ పరిపాలనలో వార్డు సభ్యుల పాత్రను బలోపేతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెంపొందించడం లక్ష్యంగా ఈ శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పచ్చదనం పెంపు వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. గ్రామ సభల నిర్వహణ విధానం, అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయడం, నిధుల వినియోగంలో జాగ్రత్తలు, రికార్డుల నిర్వహణ వంటి అంశాలపై అధికారులు సవివరంగా వివరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా వార్డు సభ్యులు కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను సమయానికి గుర్తించి పంచాయతీ దృష్టికి తీసుకెళ్లడం, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కారం సాధించడం వార్డు సభ్యుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం కావాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు. గ్రామ అభివృద్ధి కేవలం నిధులతోనే కాకుండా, బాధ్యతాయుతమైన నాయకత్వంతో సాధ్యమవుతుందని పేర్కొన్నారు.శిక్షణా కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వార్డు సభ్యులకు ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులను పూలదండలతో సత్కరించారు. అనంతరం శిక్షణ పొందిన సభ్యులు మరియు అధికారులు కలిసి సమూహ ఫోటో దిగారు.



# గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకం

## తాగునీటి ఎద్దడి నివారణకు సిద్ధం కావాలి

## మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా.మురళీనాయక్

**మహబూబాబాద్ /అక్షర కలం**

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే కీలక పాత్ర అని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. కేసముద్రం పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో మండలస్థాయి అధికారులతో సమీక్ష, నూతన సర్పంచుల ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ లు తప్పనిసరిగా విధివిధానాలపై అవగాహన పెంపొందించుకోవాలని, గ్రామాల్లో సమస్యలను పరిష్కరించే కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో పార్టీలకతీతంగా




గ్రామ అభి వృద్ధి ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు.గత రెండేళ్ల పాలనలో స్పెషలాఫీసర్ల పరిపాలనలో కొం తమంది కార్యదర్శిలు ఆరోపణలు ఉన్నాయని, తప్ప నిసరిగా ఆ స్పెషలాఫీసర్ల పరిపాలనలో చేసిన పని కి మాత్రమే డబ్బులు డ్రా చేయాలని చూసించారు. ముఖ్యంగా మహిళ సర్పంచ్ లు తప్పనిసరిగా అవగాహన పెంచుకొని గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. భార్యలు సర్పంచ్ లుగా ఉండి భర్తలు పెత్తనాలు చేయవద్దని, మండల అధికారుల వద్దకు తప్పనిసరిగా మహిళా సర్పంచులు భర్తలను తీసుకొని మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యా లయాలకు రావాలని అలాంటివారికి మాత్రమే పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు.వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా సర్పంచ్ జాగ్రత్తలు తీసుకోవాలని ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న కార్యదర్శులు సర్పంచులు సమన్వయం తో సమస్యల పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సమావేశానికి ముందు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 49 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, సర్పం చ్ లు , ఉప సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వేతనాలు ఎక్కువ అని వ్యాఖ్యానించడం వెనక్కి తీసుకోవాలి.

**మహబూబాబాద్/అక్షర కలం**



తెలంగాణ విద్యా విధానం 2026 పేరుతో గురువారం ముఖ్యమంత్రికి సమర్పించిన రిపోర్టులో ఒకటో తరగతి నుంచి మూడు భాషల విధానం ప్రవేశపెడతామని పేర్కొనడం ద్వారా విద్యార్థుల బాల్యంపై భారం పడుతుందని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల .భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ విద్యావిధానం 2026 రిపోర్టు లో కొన్ని అంశాలు స్వాగతించేవిగా ఉన్నప్పటికి మరికొన్ని అంశాలు అసంబద్ధంగా కనపడుతున్నాయని వాటిని సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వ ప్రాథమిక విద్యను ప్రాథమిక పాఠశాలకు అనుసంధానం చేయడం ఆహ్వానించదగ్గ విషయమైనప్పటికీ పూర్వ ప్రాథమిక విద్యను బోధించడానికి సుశిక్షితులైన ఉపాధ్యాయుల కొరత ఉందనీ, ప్రత్యేక కళాశాలల ద్వారా శిక్షణ ఇచ్చి కాంట్రాక్టు పద్ధతిలో కాకుండా పర్మినెంట్ పద్ధతిలో ఉపాధ్యాయులను నియమించాలన్నారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ బోర్డులను విలీనం చేసే ప్రక్రియలో ఎదురయ్యేటటువంటి ప్రతికూల అంశాలను లోతుగా చర్చించాలన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల వేతనాలు ఎక్కువగా ఉన్నాయని వ్యాఖ్యానించడం సరికాదని, ఉపాధ్యాయుల అర్హతలు, సేవలు, పే కమిషన్ సిఫార్సుల ప్రకారమే ఇతర ఉద్యోగుల తో పాటు ఉపాధ్యాయుల వేతనాలు కూడా నిర్ణయించబడతాయన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ పేరుతో కొన్ని గ్రామాలలోని పాఠశాలను విలీనం చేసి, ఆయా గ్రామాలలో బడులు లేకుండా చేసి,బస్సుల ద్వారా విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రస్తుతం నిర్వహించబడుతున్న అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని అన్నారు. ఖాళీ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తూ, సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి పర్యవేక్షణ విధానాన్ని మెరుగుపరచాలన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955